REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 9-1-40 మంగళవారము MADRAS, TUESDAY JANUARY 9, 1940 { No. 245

నూతన సంవత్సర ప్రారంభమున
మచిలీపట్టణము
హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్.
దేశీయులకు నమస్కరించుచు యీ
అయిదవ సంవత్సరములోకూడ యథా
ప్రకారం తోడ్పడ ప్రార్థించుచున్నారు.

ప్రకటన

నాజనకులగు శ్రీ శ్రీ శ్రీ "సూక్తిసుధానిధి, కవిశేఖర" వడ్డాది సుబ్బారాయ కవికృత గ్రంథములలోని నాటకములు, ఇకను లెవ్వరును నా అనుమతి లేనిదే ప్రచురించకూడదనియు, సదరు గ్రంథములలోని భాగము లుచ్చరించినవారు వారు నా అనుమతి పొందవలయుననియు, సదరు గ్రంథములు ఏవైనను కోరువారు, ఈక్రింద చిరునామాకు వ్రాసి పంపించగలననియు, భారతీయుల కెల్లరకు మనవి చేసుకొనుచున్నాను.

ఇట్లు,
వడ్డాది ఈశ్వర ప్రసాదరాయుడు,
"వసుధివనము" ఇనీసుపేట,
రాజమహేంద్రవరము.

ప్రకటన

కర్నూలు జిల్లా బోర్డుమారు లోకల్ ఫండ్ డిస్పెన్సరికి అర్హతగల ఒక మంత్రిసాని రూ 25-½-35 జీతముపై కావలెను.

దరఖాస్తులు జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారికి పంపవలయును. భాగము చేయుటకు మూడు రెండు సంవత్సరములు ప్రాబేషను పూర్తి కావలయును

B. V. SUBBA REDDY,
President,
21-12-39. Kurnool District Board.

నోటీసు

TAYLOR HIGH SCHOOL,
NARSAPUR.
General Elections.

Old Boys 15-1-1940 లోపల రిజిష్టరు చేసికొనవలెను. Candidates యొక్క Nominations 18-1-1940 నాటికి సెక్రటరీ గారికి చేరవలెను.

Y. NARAYANAMURTI,
5-1-1940 Secretary.

ఫాస్ట్ లివర్ రిస్టువాచ్ రు. 2-12-0



చిన్నసైజు 5 సం॥లు గ్యారంటీ. గుండ్రని రకము, చదరము లేక నలచదరము ఖరీదు రు 2/12. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వర్ణము గలది రు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలోనున్నదిరి లేడీవాచ్ రు 6/0 రార్లతోకూడ గోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/, తపాలఖర్చుప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta

శ్రీ దుర్గాకళామందిరము,
9-1-40 మంగళవారము
మొదలు

కమలా మూవీటోన్‌వారి టాకీ ఫిల్ము

మోహినీమంత్రం

CITY of SILENCE

శ్యాము, హేరాలాలు, కన్‌వార్, ఉమ, ప్రేమ వగైరా నటించిరి.

రాబోవు తెలుగు టాకీ :—
కుబేరాపిక్చర్సువారి బ్రహ్మాండమైన ఫిల్ము

మైరావణ

పిడుదలకై ఎదురుచూడుడు.

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకము యిచ్చు ది. మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, ఉత్సవబలము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది.
2 డబ్బీలు రూపాయి.

20 తులముల డబ్బి రు 1-4-0 వి. పి. 0-7-0

(1) బి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరడి - [illegible]

3144 94

అమృతాంజనము వారి

40 నం॥

తామరతైలము

తామర, తీట, పనుగుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

పాకెట్ సైజు

డబ్బా సైజు

దంతచూర్ణము

పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగానుండును.

సర్వి 1 8 0-2-0.

నోటీసు

నా దత్తపుత్రుడు, శ్రీమంతుల వెంకట రాఘవరావు, దుర్వినియోగము చేయు నిమిత్తము, యితరులనుండి ఋణములు గైకొనవలెనని దేశము తెలియచున్నది. ఋణదాత కిందుమూలముగా తెలియజేయడ మేమనగా, నా ఆస్తియందు, నా దత్తున కేవిధమైన హక్కును లేదు. ఆయన చేసిన ఋణములు నన్నుగాని నా స్థానీయులనుగాని బాధింపజాలవని యీ ప్రచురణ చేయడమైనది.

శ్రీమంతుల సూరయ్య,
పిఠవరం, పెద్దాపురం తా॥ తూర్పుగోదావరిజిల్లా.
23-12-39.

నోటీసు

సివిల్ ప్రొసీజర్ కోడ్డు
ఆర్డరు (1) రూలు 8 ప్రకారం నోటీసు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కృష్ణా జూటు & కెటన్ మిల్సు లిమిటెడ్‌ను గురించిన సదరు కంపెనీ షేరుహోల్డర్లకు.

సదరు కంపెనీ తాలూకు జూటుమిల్సును 5 సంవత్సరములు డెడ్రాజ్ భర్తియాగారికి సం॥ 1-కి రు 30,000/- చొ॥ కంపెనీ డైరెక్టర్లు మోసబిధనుగా తక్కువ పాటకు యిచ్చియున్నారనే వగైరా సంగతులతో డైరెక్టర్లనుచేసిన 17-11-39 తేదీ తీర్మానము ప్రకారం సదరు డెడ్రాజ్ భర్తియాగారిని పనిచేయకుండా ఇంజంక్షనుయిప్పించమని వగయిరా పరిహారములు కోరుచు, కంపెనీ షేరుహోల్డర్ల తరఫున మల్లాది సత్యనారాయణగారు ఏలూరు జిల్లాకోర్టులో O. S. 33/39 రుగల కంపెనీ డైరెక్టర్ల మీదను, డెడ్రాజ్ భర్తియాగారిమీదను, కంపెనీసగూడ ప్రతివాదిగాచేర్చి వేసినదావా 27-1-40కి వాయిదాఅయియున్నది. అట్టిదావా షేరుదార్ల తరఫున వారిలాభ నిమిత్తం దాఖలుచేయుటకు కోర్టువారు 3-1-40 తేదీన అంగీకారము దయచేసి ఉత్తర్వు లిచ్చివారుగాన తెలుపడమైనది.

వై. సాంబశివశాస్త్రి,
వాదితరఫున్ప్లీడరు

1940 క్యాలెండరు - ఉచితము

రమణీయమైన లక్ష్మీ రవివర్మ యొక్క పటము

కేరళ కాంబినేషన్ సోపు

శాండల్, వేప్ మరియు రోజ్ సబ్బు బిళ్లలు ఒక్కొక్కటి వంతున ఉన్న ఒక ప్యాకెటు కొనేవారికి ఉచితముగా యొసంగబడును.

వర్తకులందరివద్దను దొరకును.

కొంతకాలముపరకు మాత్రమే ఈ మాదిరి యొసంగబడును.

కేరళ సోపు ఇన్‌స్టిట్యూటు, కాలికట్,
KERALA SOAP INSTITUTE, CALICUT.

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా

సెంట్రల్ ఆఫీసు, కలకత్తా.

ప్రకటన

బ్యాంకు 5-వ వార్షిక సాధారణ సమావేశము 1940 సం॥ జనవరి 5 వ తేది సోమవారం మధ్యాహ్నము 3-30 గంటలకు (కలకత్తా టైము) కలకత్తా, బొంబాయిలలో జరుగునని ఇందుమూలమున తెలియజేయడమైనది. ఈదినమున ఉదహరించిన కార్యక్రమము జరుపబడును:—

(ఎ) 1939 సం॥ డిసెంబరు 31 వ తేది నాటికి ఉన్న బ్యాంకు బాలెన్సు షీటు, ఆ సంవత్సరము ప్రాఫిట్ అండ్ లాస్ ఎకౌంటు, ఆడిటరు రిపోర్టుతో సహా సభలో చదువబడి, విమర్శింపబడును.

(బి) ఆడిటర్లను వారి రుసుములను నిర్ణయించుట.

ఎక్సక్లూజనుల్ ఎక్స్‌ప్లేనేషన్ 20 ఎ (1) ననుసరించి తెలియజేయడమేమనగా, ఈదినమున ఉదహరించిన విషయములను సభలో చర్చకు తీసుకొనిరావలెనని రెండునోటీసులు వచ్చియున్నవి.

(1) "1940 సంవత్సరమునకు బ్యాంకు ఆడిటరుగా అబాని మోహన్‌రాయి, ఎం. ఎ., బి. కాం. (ఎడిన్‌బర్గు), యఫ్. యస్, ఎ. ఎ., సి, ఎ., ఆర్. ఎ, చార్టర్డు ఎకౌంటెంటు ఆఫ్ 1-బి, ప్రాత పోస్టాఫీసు బిల్డింగు, కలకత్తా గారిని నియమింపవలెనని ఈ సభవారు కోరుచున్నారు."

(2) "1940 సంవత్సరమునకు బ్యాంకు ఆడిటరుగా భూపేంద్రమోహన్‌రాయి, యం. ఎ. (కాం), ఎ. యస్. ఎ. ఎ, ఆర్. ఎ., ఇన్‌కార్పొరేటెడ్ ఎకౌంటెంటు ఆఫ్ కనాట్ సర్కస్, న్యూఢిల్లీ గారిని నియమింపవలెనని ఈ సభవారు కోరుచున్నారు."

జె. బి. టైలరు,
గవర్నరు.

బెండరులు.

ఈ క్రింద వివరించిన పనికి సీల్డు టెండర్లు 1940-వ సం॥ జనవరి 30-వ తేది సాయంకాలము 5 గంటలవరకు ఆఫీసు ఉండే కాలములో జిల్లా బోర్డు యింజనీయరుగారిచే కాని, వారి వల్ల ఏర్పాటుచేయబడిన వారిచేగాని తీసికొనబడును. టెండరు ఫారములు, అందుకు సంబంధించిన డిజైన్లు టెండరు షెడ్యూల్సు, యితర డాక్యుమెంట్సు రు 15/- లు చెల్లించినచో జిల్లాబోర్డు యింజనీయరు ఆఫీసులో దొరకును.

పని వివరము

మండపేట కపిలేశ్వరపురము రోడ్డునకై 5-8 లో రోరంగి కాస్త్వైపున నెరుగుమూడి వద్ద 72 అడుగులు వెడల్పు కాలానల ఆర్. సి. సి. బాస్కెట్సు గర్డరు వంతెన కట్టుటకు యెస్టిమేటు రూ. 39,800/-

కాకినాడ జిల్లాబోర్డు ఇంజనీయరు ఆఫీసు.
4—1—1940 తేది

పి. యస్. బారోజీ,
జిల్లాబోర్డు ఇంజనీయరు,
తూర్పు గోదావరి
కాకినాడ.

నోటీసు

ఎం. ఎస్. ఎం. రైల్వే

రేణిగుంట, గుత్తి స్టేషనుల మధ్య ప్రయాణము సాగించుచున్న నెం. 35, 36 రైలుబండ్ల టైములు 1940-వ సం॥ జనవరి 16-వ తేదినుండి మార్చబడు నని ప్రజలకు తెలియజేయడమైనది. మార్చబడిన టైముల వివరములను రేణిగుంట, గుత్తి మధ్య నుండు స్టేషను లన్నిటిలోను తెలుసుకొనవచ్చును.

పా॥ గోదావరిజిల్లాకోర్టులో

O. S. 10/1937 E. P. 36/1938.

వాదిగారు: రావుబహద్దరు మోతే గంగరాజు జమీందారుగారు.

ప్రతివాదులు: గుత్తా రామయ్య వగైరా.

వేలం వాయిదా 12-2-1940

నెల్లూరు గోదావరిజిల్లా యేలూరు తాలూకా యేలూరు సబు డి॥ యిలాకా చాటపర్రుగ్రామంలోని 1, 3, 4 ప్రతివాదుల తాలూకు వారి గారికి సంక్రమించియున్న బాపతు వేలం కొనవలసిన ఆస్తి వివరం. పల్లంధూములు.

రిజిస్టరు సర్వెనెం.	పరిమాణం	యం.	సెంట్లు.
1.	362/3	0	36
2.	363/1	1	57
3.	278	0	20
4.	37/1	1	65
5.	38/1	1	34
6.	38/3	1	37
7.	39/2	1	77
8.	39/4	1	46
9.	40	3	17
10.	41	2	70
11.	42	1	40
12.	185	3	80

సదరు 1 లగాయతు 12 వరకు అయిటముల ఆస్తిపైన కలగర సుబ్రహ్మణ్యంగారి భార్యా వెంకటసుబ్బమ్మగారికి 1-3 ప్రతివాదులు సం॥ 23-12-1935 సంవత్సరం తేదిని రు. 7000-0-0 లకు వ్రాయించి యిచ్చిన అస్వాధీనపుతనఖా పత్రం బాకీకి లోబడి వేలం కావలెను.

13.	201/4	0	39
14.	274	1	86
15.	275	4	48
16.	282/1	2	18
17.	283	2	26
18.	284	4	38
19.	285 యం. 3,34 ట్లు లో తూర్పువైపు	1	45

20. డిటో గ్రామములోని 1-3-4 ప్రతివాదులు తాలూకు యిల్లు స్థలమునకు హద్దులు. తూర్పు నాగంటి ఆంజనేయులు వగైరాలు తాలూకు జాయింటు స్థలం, దక్షిణం రాజవీధి, పడమర రాజవీధి వుత్తరం వడ్లపట్ల వీరభద్రయ్యగారి యిల్లు. ఈ హద్దులమధ్య చతురం సుమారు 500 గజములు స్థలమున్ను యిందులోని పెంకుటి యిల్లున్నూ,

21. డిటో గ్రామంలోని కొట్లపాలెంకి హద్దులు. తూర్పు రాజవీధి, దక్షిణం రాజవీధి, పడమర దొడ్డపనేని కృష్ణయ్యగారి కొట్లు. వుత్తరం మేడికొండ పెరుమాళ్లు, దొడ్డపనేని కృష్ణయ్యగార్లు నడచేదారు; ఈ హద్దుల మధ్య సుమారు 300 గజముల స్థలమున్ను యిందులోనున్న పెంకుటికొట్లు సాలికి.

1. నెల్లూరు గోదావరి డి॥ యేలూరుతాలూకా భీమడోలు సబు డి॥ పోతునూరు గ్రామంలోని 1-3-4 ప్రతివాదులు తాలూకు జిరాయితి మెర్కబాపతు పల్లంపాత సర్వి 444/173 యం. 22. 50 ట్లు యిందుకు సరియైన కొత్త రిజిస్టరు సర్వి నెం. 726 రు యం. 22. 55 ట్లులో దక్షిణంవైపు యం. 19 - 55 ట్లు భూమికి హద్దులు. తూర్పు వాదిగారు వగైరాలభూమి దక్షిణం ఈ నెంబరులోని భూమి. పడమర మురుసురోడు. వుత్తరం వాదిగారి భూమి.

2. డిటో గ్రామంలోని సర్వి నెం. 444/157 రు రిజిస్టరు సర్వి నెం 744 రు యం. 22. 34 ట్లులో వుత్తరం వైపు యం. 20. 34 ట్లు.

నెల్లూరుగోదావరి డి॥ యేలూరు తాలూకా యేలూరు సబు డి॥ యేటివద్దయున్న యేలూరు గ్రామంలోని జిరాయితి పల్లంభూములు వివరం.

1.	573/2	5	83
2.	572/2	9	6
3.	580/1	0	8
4.	573/1	1	20
5.	572/1	1	98
6.	572/3	1	48
7.	572/4	1	19
		20	82

ట్లులో 1-3 ప్రతివారులు పనంవారు భూమి రు 10-41 ట్లు.

8. ఏలూరుగ్రామంలోని 1-3-4 ప్రతివారులు తాలూకు మునిసీపలు నెం C రు వార్డు T. S. 1528, 1529 గ్లగల యిల్ల స్థలమునకు హద్దులు. తూర్పు నాటూరి సీతామహాలక్ష్మమ్మతాలూకు స్థలం కొంతవరకున్ను సుసునూరి సోములు తాలూకు స్థలం కొంతవరకున్ను కిలారు వెంకట సుబ్బయ్య తాలూకు స్థలం కొంతవరకున్ను దక్షిణం పహిమున్నీసాబీ గంసాహెబా తాలూకు యింటి స్థలం కొంతవరకున్ను మేస్త్రీ కిమము తాలూకు స్థలం కొంతవరకున్ను పెనపాటి మల్ల వ్యవసాయాల తాలూకుస్థలం కొంతవరకున్ను, వుత్తరం సన్నిధి వీరరాఘవులుగారి తాలూకుస్థలం యాంసూరి సుబ్బారావుతాలూకు స్థలం కొంతవరకున్ను నూటూరి సత్యేశ్వరగ్రావు తాలూకుగోడ కొంతవరకున్ను యీహద్దుల మధ్య చతురం సుమారుగ 1020 లు స్థలమున్ను యిందులోని పెంకుటియిల్లు నాలుగున్నూ వరకు యిల్లతాలూకు కలపతోలు వేలం కావలెను.

కే. పార్థసారథి,
స్పెషల్ అడ్వకేటు తరఫు వకీలు.

ది వెస్టరన్ ఇండియా

లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, సతారా సిటీ.

స్థాపితము 1913 సంవత్సరం.

తక్కువ ప్రీమియములకు ఎక్కువ లాభములు
లాప్సురేషియో హిందూదేశపు కంపెనీ లన్నిటిలో చాల తక్కువ

రు 1000 లకు ఒక సం॥కు బోనసు

యెండోమెంటు రు 20 లు. జీవితభీమా రు 25 లు.

కృష్ణా, గుంటూరుజిల్లాలకు
ఆర్గనైజరు శ్రీ వీరుభొట్ల శివరామ కృష్ణయ్యగారు, బిసెంటురోడ్డు,
బెజవాడ.

మిగతా తెలుగుజిల్లాలకు
జిల్లా ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు:—కొమ్మారెడ్డి బ్రదర్సు,
(చీఫ్ ఆర్గనైజర్సు, ఆంధ్రడిస్ట్రిక్టు), ఏలూరు.

స్వాతంత్ర్య ప్రతిజ్ఞ

నూతన మార్పుల వివరణ

డా॥ పట్టాభి సీతారామయ్యగారి సమర్థనము

ఖద్దరు ప్రాముఖ్యము

రాబోవు స్వాతంత్ర్య దినోత్సవ సమయమున కాంగ్రెసువారులు గైకొనదగిన ప్రతిజ్ఞ విషయమై ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడును, కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభ్యుడును అగు శ్రీయుత డా॥ పట్టాభిసీతారామయ్యగారు ఈ క్రింది విధముగ వ్రాయుచున్నారు.—

కాంగ్రెసువారి యాశయము లింత శ్రేష్ఠగమనమున మాత్రమున్నందుకు ప్రజల మానసములు ఆనందోత్సాహపూరితములై యున్నవి. ఈ మార్పు అభివృద్ధిదాయకమా లేక అభివృద్ధి నిరోధకమా యను విషయము విమర్శకుల దృష్టినుపై చాలవర కాధారపడియుండును. నాయభిప్రాయము మాత్రము అది అభివృద్ధిదాయకమనియే. రాబోవు స్వాతంత్ర్యదినమున కాంగ్రెసువారులు దృఢమయిన నమ్మకములతో గయి కొనవలెనని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నిర్దేశించిన క్రొత్త ప్రతిజ్ఞ మనముందునడకలో క్రొత్త మైలు రాయియని చెప్పదమను. ఖద్దరునందును మిగతా నిర్మాణ కార్యక్రమమునందును గృఢ విశ్వాసము ఈ క్రొత్త ప్రతిజ్ఞలో నిమిడియున్నది. హరిజనుల అభ్యున్నతికై పాటుబడుట, మతసఖ్యతకై ప్రయత్నించుట కాంగ్రెసు కార్యక్రమమునందు చాలకాలమునుండి యున్నవే. ప్రజలు వీని విషయమై ఉదాసీనత వహింపక అత్యంత శ్రద్ధతోపాటుబడుట ధర్మము.

కాని ఖద్దరు విషయమున పట్టుదల గల కాంగ్రెసు వాదులకు గూడ తీవ్రభేదములు ఇట్లు కనబడుచున్నవి. ఖద్దరులో నచంచలమగు విశ్వాసముండుట అహింసయందు అచంచలమగు విశ్వాసము కలిగియుండుట యనును. ఖద్దరునందు విశ్వాసము లేకపోయినచో అహింసా ధర్మముగా తలపంక కేవలము కార్యసాధనమునకు మార్గముగా నవలంబించినట్లనును. ఖద్దరును కేవలము కార్యసాధనముగా దలంచు మిత్రులు భారత జాతీయ పునర్నిర్మాణమునందు ఖద్దరుకు గల స్థిరత్వమును గ్రహింపక దానిని కేవలము తాత్కాలికముగా నెంచుచున్నారు. ఖద్దరు ఉద్యమమును ప్రారంభించినవారి కది ప్రాణతుల్యమైయుండ, పవిత్ర ధర్మమైయుండ వీరు దానిని కేవలము యుక్తిగా మాత్రము తలంచుచున్నారు. ఈ రెండు పక్షముల వారును ఇరువది ఏండ్లనుండియు కలిసి అన్యోన్యభావముగ పనిచేయుచుండినను వీరికిగల భేదములు చాల దాటరానివని గ్రహింపవచ్చును. ఈయిరు పక్షముల వారికినియు తీవ్రభేదము లెందు కున్నవో ఈసమయమున విచారించుటవసరము.

అహింసకు చిహ్నము

ఖద్దరు అహింసకు చిహ్నముగా నున్నది. ఖద్దరు గ్రామపరిత్రాణులకురాజు. భారతదేశము నందలి 7 లక్షల గ్రామములు భారత జాతీయ సౌధమునకు పునాదులు. వానిని చెక్కుచెదరకుండ నంచలములు అని లేమ పూర్వఘటనను తిరిగి జ్ఞాపకమునకు చేయవలెను. ఈ 7 లక్షల గ్రామప్రజలును అహింసా దీక్షబద్ధులై యున్నారు. దౌర్జన్యమునకు బాహ్యచిహ్నమును యంత్రశక్తి తత్వమునకు వారు బద్ధశత్రువులు. యంత్రాభివృద్ధికి దౌర్జన్యమే ఆధారము యంత్రములు విస్తారముగా వస్తువులను ఉత్పత్తి చేయుటచే వానికితగిన ముడిసరుకులును కావలసి యున్నది. తత్ఫలితముగా వస్తువులు అమ్ముడుపుటకు పెద్దమార్కెట్లు కావలెను. ఒకజాతిపై మరియొకజాతి రాజకీయాభిప్రాయము వహించినప్పుడే యివిసాధ్యమగును. పారిశ్రామిక కాభివృద్ధిని నిలువబెట్టుకొనుటకు ఒకజాతి మరియొక జాతి పై తమ సేనాబలములతో రాజ్యముచేయుటవసరమని దీనియర్థము. ఈ రెండును కలిసి సామ్రాజ్యతత్వమని చెప్పబడును. దౌర్జన్యమును విద్యుచ్ఛక్తికి పోల్చవచ్చును! యంత్రములు ఈ విద్యుచ్ఛక్తి ప్రసరించు తీగెయని చెప్పవచ్చును. పారిశ్రామిక తత్వము, రాజకీయ పరిపాలనము అనునవి సామ్రాజ్యతత్వమను స్థలమున సంగమించినప్పుడు తంతియందు విద్యుచ్ఛక్తి ప్రసారము జరుగుచున్నది. కావున యంత్రములు, ఖద్దరు ఉత్తరదక్షిణ ధ్రువములంతటి జగడమును దాల్చియున్నవి.

ఖద్దరును ప్రతివాడు ధరింపవలెనని గాంధిమహాత్ముడు నమ్ముచున్నాడు. భారతదేశములోనికి విదేశవస్త్ర దిగుమతి కాగూడదు. భారతదేశములో పల్లుబట్టలు తయారు కావాలను అని ఆయన ఆశయము. భారతదేశములోగల వడుకుమిల్లులు, నేతమిల్లులు మూలి, గుడ్డగాక యితర పనులు చేయుటకు వినియోగింపబడవలసివచ్చును. ఇది పాడ్యమూయని ప్రజలకునుచున్నారు. 1818 సం॥వరకు నది సాధ్యమగునో 1943 సం॥ నుండి అది యెందుకు సాధ్యము కాదు? 1803 సం॥లో ప్రప్రథమము మనము భారతదేశములోనికి 8 లక్షల రూపాయల విలువగల వస్త్రమును దిగుమతి చేసుకొంటిమి. 1829 సం॥లో ఈ దిగుమతులు 29 లక్షల రూపాయలకు చేరెను. 1929 సం॥లో మనము 66 కోట్లు గజ, 6 కోట్ల నూలు పరని 72 కోట్లు విదేశముల నుండి తెప్పించుకొంటిమి. దీనిలో లాంకషైరు 50 కోట్లు పంపెను. 1938 సం॥లో లాంకషైరు దిగుమతులు 7 కోట్లయ్యెను. 1938 సం॥లో 50 కోట్లగజ్జ దిగుమతిచేసిన లాంకషైరు 1938 సం॥లో 7 కోట్లు మాత్రము పంపుచునని యెవ్వరైన నూహించియుండిరా? సామ్రాజ్యతత్వము 7 యింట ఆ భాగములు శిథిలమగునని యెవ్వరూహించిరి. ఐనను యిది సాధ్యమైయుండినచో తిరిగి భారతదేశములో నాబాలగోపాలము ఖద్దరు ధరింప వీలనునని నమ్ముటకు సాధ్యము గాదు.

అందరిచేత ఖద్దరు కట్టించుట ఉచితమా?

కొంత ప్రయాసపడినచో ప్రజలందరిచేత ఖద్దరు కట్టించుట సాధ్యమైనను అట్లు చేయుట ఉచితమాయనివిమర్శకులడుగుచున్నారు. కేవలము ఉచితముమాత్రమే గాదు అట్లు చేయుటయత్యంత వాంఛనీయము, అవసరము, ప్రధాన కర్తవ్యమునని చెప్పవలసియున్నది. యంత్రములను దీసివేసినచో దేశములో నిరుద్యోగము తాండవించునని విమర్శకులనుచున్నారు. యంత్రములను యెక్కువగా పెట్టుటవలన దేశములో నిరుద్యోగము తొలగునని విమర్శకుని ఆశయము. ఆంగ్లదేశములో కన్న యెక్కువయంత్రము లెచ్చటనైన కలవా? ఐనను ఐరోపా మహాసంగ్రామానంతరము ఆంగ్లదేశములో 1 కోటి 10 లక్షల మంది నిరుద్యోగులుండిరి. క్రొత్తయుద్ధము ప్రారంభమైన సమయమున ఈసంఖ్య 15 లక్షలకు తగ్గెను. ఆంగ్లదేశములో నింత నిరుద్యోగబాధయుండుటకు కారణమేమి? తగినన్ని మిల్లులు, యంత్రములు, ఫాక్టరీలు లేకనా? ఈవాదములో పసలేదు.

అత్యంతము వాంఛనీయము

ప్రతివాని చేత ఖద్దరు కట్టించుటత్యంతము వాంఛనీయము. 1808 సం॥వరకు యితర దేశముల నుండి మనము గుడ్డ తెప్పించుకొనవలసిన అవసరము కలుగలేదు. ప్రజలు అంతవరకు గుడ్డలు లేకుండనుండిరా? లేదు. డక్కా మిల్లుబు, ముర్షదాబాదు పట్టులు లోకప్రసిద్ధి గాంచి, ఆంగ్లేయుల ఉన్నిపరిశ్రమను నాశము చేసిన విషయమెల్లరకును తెలిసియే యున్నది. ఈస్టిండియా కంపెనీవారు విదేశములకు ఎగుమతి చేయుచుండినది ఖద్దరే. అప్పుడు 50 లక్షల చేతగాండ్రుండిరి. ఇప్పటికిని వారున్నారు. ఇప్పటికిని వారిమగ్గములున్నవి. నేడు దాదాపు ఒకకోటి చరఖాలున్నవి. ఈ నేతగాండ్రు యెట్లు బ్రదుకవలెను. మిల్లులలో వీరికి పనులిప్పించ లీలసువా? ఇట్లుచేయ వీలగునో ప్రతిమిల్లునుండి రోజుకు ఒక వేయిమంది పనిలేకుండపోదురు. దేశములో పనిలేకుండనున్న మగ్గములన్నియు తిరిగి ప్రతిష్ఠింపబడవలెనని, ఒక ఉత్తరవు రానిండు. భారతదేశమునకు గుడ్డ యితర దేశములనుండి తెప్పించుకొనవలసిన ప్రమేయముండదు. ప్రతి యింటిలోను ప్రత్తిదెట్లు, గ్రతియింటిలోను రాట్నములు, వసారాలో మగ్గములు తిరిగి వెలయును. అన్నము తరువాత ప్రతివారికి కావలసినది గుడ్డయేగదా. నేతగాండ్రు నేయకపోయినచో వడుకువారు వడకనిచో వారేమి చేతురు. ప్రతివారికి ఉద్యోగము లెక్కడినుండి వచ్చును. వారు అన్నములేక అల్లాడవలసివచ్చును.

బట్టలు నేయు మిల్లులు లేకుండ చేయవలెనని యనినప్పుడు ప్రతి యంత్రమును మానివేయవలెనని అర్థముకాదు. మనకు యంత్రములు కావలసియున్నవి. కాని ఉచితానుచిత జ్ఞాత విచారించి మనము యంత్ర సామగ్రిని నెలకొల్పవలెను. అందరికి కావలసినవస్తువును అందముగా, కండ్లకింపుగా నుండదగిన వస్తువును తయారుచేయుటకు యంత్రములనుపయోగింపరాదు. అనాదినుండి మనదేశములో వడుకువారు చాల సన్నని, ప్రశస్తమైన దారమును తీయుచుండిరి. ఈపనికి వారి చేతులు అలవాటుపడినవి. అందమైన వస్త్రములను తయారుచేయుట వారికి అపరిమితానందదాయకముగా నుండెను. అట్టివారి ఆనందమును మరము భగ్నము చేయరాదు. గృహసౌఖ్యములు, గృహపవిత్రత భగ్నముచేయకుండ ఈపనివారికి మనము పని చూపింపగలుగుచో అనాదినుండియు గౌరవముగా బ్రదుకుటకు వారు అనుభవించుచున్న సౌకర్యములను యిప్పుడు లేకుండచేయుట మహాపాపమని చెప్పవలెను. ఈ సంవత్సరమున గైకొనదగిన స్వాతంత్ర్య ప్రతిజ్ఞ ఈ ఉద్దేశ్యముతో నిర్ణయింపబడినది. కాంగ్రెసువారి సాంప్రదాయముల కీప్రతిజ్ఞ విరుద్ధమైంతమాత్రమును గాదు. భారతదేశమునకు స్వాతంత్ర్యము కావలె, మన స్వాతంత్ర్యమునకు భంగము కలిగించువారి జీవులనుపయోగింపరాదు. అనుచు యంత్రములపై నాధారపడవలెననుట పొసగదు. స్వాతంత్ర్యమనిన కేవలము భావ ప్రపంచమునందుండుట మాత్రమే గాదు. ఆంగ్లదేశమునుండి వేరుగానుండుట మాత్రము గాదు. వైజ్ఞానికముగ అధికారమును చేలాయించుటగాదు. స్వాతంత్ర్యమెంక సైతికశక్తి, ఇది ప్రజలకు తమ సామర్థ్యమునందు, విశ్వాసము కలుగజేయును. ఎందరు మనదేశముపై దండెత్తి స్వంతము చేయ ప్రయత్నించినను, చెక్కుచెదరకుండనున్న మన నాగరికతను మన సాంప్రదాయముల ప్రకారము అభివృద్ధి పరచుకొనుట కది నూతనోత్సాహము నొసంగును. ఈ సమయమున భారత స్వాతంత్ర్యముయొక్క ఉద్దేశ్యము, వ్యాప్తి, మున్నగు వానివిషయమై ప్రజల మనములయందు అనుమానములు జనించుట ఆశ్చర్యము కలుగజేయుచున్నది. ఎందుకనగా యంత్రములపై నాధారపడిన నాగరికత బొమ్మరిల్లువలె కూలుట మనము కండ్లార చూచుచున్నాము. ఈ కాలమున జరిగిన శాస్త్రాభివృద్ధి ప్రజానాశకరముగా పరిణమించుట మనము కండ్లార చూచుచున్నాము. మిల్లులపై నాధారపడుటకు బదులు మనము మన గృహములపై నాధారపడెదము గాక! పట్టణములమీద ఆశపెట్టుకొని యుండుటకు బదులు గ్రామములపై ఆశలు పెట్టుకొనియుండెదము గాక! యంత్రములపై గాక నీతిపైన నాధారపడెదము గాక! భౌతిక శాస్త్రములపైగాక తత్వవిచారణపై నాధారపడెదముగాక! పట్టలమంటపై గాక రాట్నచక్రముపై నాధారపడియుండెదముగాక!

(స్వ. వి)

పుల్లేటికుర్రు సూనికేసు

సెషన్సు కోర్టులో విచారణ ప్రారంభమగుట

పబ్లికు ప్రాసిక్యూటరు కూసీకథను వివరించుట

(స్వకీయ ప్రతినిధి)

రాజమహేంద్రవరం, జనవరి 8:—

తూర్పు గోదావరిజిల్లా సెషన్సు జడ్జీగారు ఖాన్ బహాదర్ యాహూయాలీ సాహెబుగారు నేడు పుల్లేటికుర్రు కూసీకేసులో విచారణ ప్రారంభించిరి.

ఈ కేసులో ముద్దాయిలు:—(1) బోనం నారాయణరావు, (2) సుంకాబత్తుల సర్వారాయుడు, (3) మీనలియం, (4) కొనూరి గంగన్న, (5) కొమ్మూరి సత్యం, (6) నాళ్ల వీరాస్వాము, (7) బళ్ల మల్లికార్జునుడు, (8) వాల్మీకి వెంకన్న, (9) పి. పల్లంరాజు, (10) బంగారాల వీరన్న.

ఈ కేసులో హత్య గావింపబడినవారి పేర్లు (1) ప్రభల చినసుబ్బారావుగారు, (2) సుబ్బారావుగారి భార్య సూరమ్మగారు, (3) సుబ్బారావుగారి తల్లి శేషమ్మగారు, (4) సుబ్బారావుగారి కొమార్తె బాలాత్రిపురసుందరమ్మగారు.

జడ్జీగారు ముద్దాయిలకు చార్జిషీటు చదివి వినిపించిరి. ఏమైన చెప్పుకొందురా యని అడుగగా, నేరము విషయమై తమ కేమియు తెలియదని ముద్దాయిలు నుడివిరి.

పిమ్మట ప్రాసిక్యూటరుగారను శ్రీ చావలి సూర్యనారాయణ రావుగారు ప్రాసిక్యూషన్ కేసును క్లుప్తముగా ఎనిమిదిరులకు తెల్పిరి.

ఒకటవముద్దాయి బోనం నారాయణరావు, కీ॥ శే॥ ప్రభల చినసుబ్బారావుగారు 1930 నుండి పంచాయతీ జిల్లాబోర్డులలో ప్రత్యర్థులుగా నిలబడి ఎన్నికలకు పోటీచేయుచుండిరని యు, వారిద్దరు చెరియొక రాజకీయకక్షకు జెందినవారనియు, క్రమముగా వీరి ఎన్నికతగాదాలు వ్యక్తికక్షలుగా పరిణమించెననియు నుడివిరి. రెండుసంవత్సరముల క్రిందట ఒకటవ ముద్దాయి, రెండవ, తొమ్మిదవ ముద్దాయిలతో కలసి కీ॥ శే॥ సూరమ్మగారి మానమును హరించుటకు ప్రయత్నించెననియు, నేరము వారము రోజులకు జరుగుననగా తిరిగి ఒకటవ ముద్దాయి రెండు, మూడు ముద్దాయిల సాహాయ్యముతో ఎట్టి ప్రయత్నమే చేసెననియు, ఒకటవ ముద్దాయి చర్యవలన కీ॥ శే॥ సుబ్బారావుగారికి, వారిభార్య సూరమ్మగారికి చాల ఆగ్రహము కలిగెననియు, 27-4-39 తేదిని ఒకటవ ముద్దాయి తనయింటివద్ద సభ చేసెననియు, ఆ సభకు ముద్దాయి లందరు హాజరయిరనియు, యీ సభలో సుబ్బారావుగారిని సూరమ్మగారిని చంపుటకు తీర్మానింపబడెననియు, నాటిరాత్రియే సుబ్బారావు, సూరమ్మగార్లు చంపబడిరనియు, 27-6-39 తేదిని జరిగినసభలో సుబ్బారావుగారి తల్లిని, కొమార్తెను చంపుటకు నా రమకొన పోయియుండవచ్చుననియు, వసరుమయమున ముద్దాయిలను వారు సుత్తింపులచే వారిని చంపియుందురనియు పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు తెల్పిరి.

పిమ్మట ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ ప్రారంభమయ్యెను

ప్రాసిక్యూషన్ పక్షమున పబ్లికు ప్రాసిక్యూటరుగారను శ్రీ చావలి సూర్యనారాయణగారును, ఒకటి, మూడు, ఐదు, ఆరు, ఏడు, పదిమంది, తొమ్మిది, పది ముద్దాయిల పక్షమున శ్రీ సుగ్రాల వెంకటకృష్ణారావుగారును, టి. వి. సుబ్బారావుగారును, రెండవముద్దాయి పక్షమున జె. వి. సుబ్బారావు, యం. వెంకటేశ్వరరావుగార్లును, నాల్గవ ముద్దాయి పక్షమున శ్రీ రామబ్రహ్మంగారును పనిచేయుచున్నారు.

(స్వ. వి)

టర్కీ-పట్ల సానుభూతి

లూధియానా సభ

లూధియానా, జనవరి 7:—

పంజాబుగవర్నరు ప్రధాని కలిసిచ్చిన విజ్ఞప్తి మేరకు లూధియానా పౌరులు సమావేశమై అనాటోలియాలో భూకంపంవల్ల కలిగినవ్యసనమునకు టర్కీ-పురిపట్లికుకు తమసానుభూతిని తెలిపిరి. సభలో సుమారు 2800 రూపాయలు వసూలైనది. ఇందులో మునిసిపలు కమిటీవారి వేయి రూపాయల విరాళము చేరియున్నది.

సర్ సుల్తాను అహమ్మదుగారు

అలహాబాదు, జనవరి 7:—

సర్. సుల్తాను అహమ్మదుగారు ఇవాళ పాట్నానుండి ఇక్కడికివచ్చి గవర్నరు సలహాదారుడు పన్నాలాలుగారింట బసచేసిరి. సర్. సుల్తానుగారు యు. పి. గవర్నరుగారిని చూచిరి. ఆయన ఇవాళ రాత్రి తిరిగి పాట్నాకు వెళ్లిరి.

భా॥ కాం॥ మహాసభకు యేర్పాటులు

సన్మాన సంఘం

కార్యనిర్వాహక సంఘసభ

పాట్నా, జనవరి 8:—

1940 మార్చి నెలలో హరీపురాలో రాంఘడులో జరగనున్న భారతకాంగ్రెసు మహాసభయొక్క సన్మానసంఘంవారి కార్యసంఘసభ యీవాళ పాట్నాలో జరిగింది. నగరపరిశ్రమణాదులను కావలసినధనమును శాంక్షనుచేశారు ఆ సమావేశంలోనే పనులు చేయబడవలసిన మొత్తాలను నిర్ణయించారు. పాకశాలలు వైద్యశాలలు మొదలైన వాటినినిరించి నిర్ణయాలనుచేశారు. ఈ సభకు నీహారు మాజీకాంగ్రెసు ప్రధానమంత్రి శ్రీ కృష్ణసింహా మాజీ ఆర్థికమంత్రి అనుగ్రహనారాయణ సింహాగార్లుహాజరవచ్చారు. భారత అసెంబ్లీ సభ్యుడు రామనారాయణసింహాగారు సభకు అధ్యక్షతవహించారు. దర్భంగజిల్లాలో 45 వేల రూపాయలున్నూ, హజారీబాగుజిల్లాలో 25 వేల రూపాయలున్నూ, పాట్నా, మాంఘీరు, భాగల్పూరు, ముజఫరుపూరుజిల్లాలలో చెరి 15 వేలున్నూ వసూలు కావాలని కార్యసంఘంవారు నిర్ణయించారు. సన్మాన సంఘసభ్యులను చేర్చి వారివల్ల రుసుమును వసూలుచేయడంవల్లగాని విరాళాలను వసూలు చేయడంవల్లగాని ఆయాజిల్లాల కాంగ్రెసు సంఘాలవారు పైని తెలుపబడిన మొత్తాలను సమకూర్చవలెను. ధనము వసూలుసంఘానికి శ్రీ కృష్ణసింహాగారు అధ్యక్షులుగా వుండాలని సభవారు కోరారు. ప్రేక్షకుల టిక్కెట్లఖరీదు ఆఖరుటేటు 50 రూపాయలు, మిక్కిలి హెచ్చుటేటు 1000 రూపాయలు. ఈమధ్యలో 100, 250, 500 యీమూడు క్లాసులు లున్నాయి మొత్తం 5 క్లాసులు. ప్రేక్షకులటిక్కెట్లకు మిక్కిలి తక్కువవేలీటును తరువాత నిర్ణయిస్తారు. విరాళాల నిచ్చేవారు ప్రేక్షకుల టిక్కెట్లనైనా కొనవలెను. లేదా సన్మానసంఘంలో సభ్యులుగానైనా చేరవలెను. అపుడు వారిచ్చినమొత్తాలు విరాళాలజాబితాలో చేర్చబడవు.

కాంగ్రెసువగరులో ఒకేపాకశాల వుండదు. అనేకపాకశాలలు వుంటాయి వాటిసంఖ్యను తరువాత నిర్ణయిస్తారు.

నీహారురాష్ట్రీయ హోమోపతివైద్యసంఘం వారున్నూ రాష్ట్రీయ ఆయుర్వేదవైద్యసంఘం వారున్ను వేరువేరుగా వైద్యశాలలను యేర్పాటు చేస్తారు.

నగరం ఆవరణలో వార్తాపత్రికలను అమ్మగోరేవారు ముందుగా సన్మానసంఘంవారి వద్దనుంచి లైసెన్సును పొందవలెను.

రాంఘీరోడ్డు స్టేషనునుంచిన్నీ, (ఇ. ఐ. ఆర్.) రామఘరు టవును స్టేషను నుంచిన్నీ (బి. ఎన్. ఆర్.) నుంచిన్నీ రాకపోకలకు తక్కువవేళ్లే నేర్పరచవలెనని సంఘంవారు ఆ రెండు కంపెనీల వారిని కోరారు.

అధ్యక్షుని పూలతేంపు నిమిత్తం యేర్పాటు చేయడానికి రామనారాయణసింహా, హరిహర ప్రసాదుసింహాగార్ల నిద్దరిని కోరారు.

నగర నిర్మాణం, నీటిసప్లయి, దీపాలు వీటికి మూడింటికి 118 వేలరూపాయలను, వలంటీరు దళం నిమిత్తం 60 వేలున్నూ, పాకశాలల నిమిత్తం 12 వేలున్నూ, జనరలు అడ్మినిస్ట్రేషను నిమిత్తము 25 వేలున్నూ, ప్రదర్శనశాల నిమిత్తం 10 వేలున్నూ కాంక్షను చేశారు. (అ. ప్రె.)

వైస్రాయి కార్యక్రమం

హైస్కూలుభవనము తెరుచుట

బొంబాయి, జనవరి 8:—

వైస్రాయి దంపతులు బొంబాయి నగరంలో నగర పోలీసు దళంవారు. వర్షమున కొకమారు జరుపు పెరేడును దర్శించి బంగారు పతకములను పంచిపెట్టిరి.

నేడు వైస్రాయిని దర్శించిన అనధికార ప్రముఖులలో ముఖ్యులు జమ్నాదాస్ మెహతా, చిమన్‌లాల్ సెతల్వాదు, సర్ పైరంజీజిజిభాయి, డా॥ బి. ఆర్. అంబేద్కరుగార్లు.

బొంబాయి గవర్నరు దంపతులు వైస్రాయి దంపతులకు విందు చేసిరి. అనంతరం వైస్రాయిదంపతులు విందుచేసిరి.

వైస్రాయిగారు సెంటు మేరీహైస్కూలు యొక్క క్రొత్తభవనమునకు ప్రారంభోత్సవము జరుపుచు ఇట్లు చెప్పిరి:—

"మీ హైస్కూలును దర్శించుటవల్ల ఎంతో సంతోషం కలిగింది. పూర్వాచార సాంప్రదాయములలో మంచిని గ్రహించి బోధించుటే మీ ఆశయమని వినుటవల్ల నాసంతోష మతిశయిల్లినది. మీ హైస్కూలుకు ఈ క్రొత్త భవనం చాలా అవసరము. కొబట్టి లక్షరూపాయలింగుకు ఖర్చుపెట్టుట వృథాకాదు. చాలా ప్రశంసనీయమగు సంగతి. చాలా ఖర్చులన్న పరిస్థితిలో బొంబాయి ప్రభుత్వంవారు మీకు భవన సహాయం చేయుటయు గొప్ప విషయము. 500మందివిద్యార్థులుండి, 75 ఏళ్లనుండి పనిచేయుచున్న పాఠశాల నగరమునకే పెద్ద గౌరవమని చెప్పవచ్చును. బొంబాయి మేయరుగారి భవనమునకు శంకుస్థాపన మొనర్చిరి. ఈ భవన ప్రారంభ మహోత్సవము జరుపు గౌరవము నాకు దక్కినది."

బొంబాయికు పోవు త్రోవలో ఖల్లినా గ్రామస్థుల సన్మాన మందుకొనుటకు వైస్రాయిగారి కారాగెను. ఒక చెట్టుక్రింద సన్మానము జరిగెను. (అ. ప్రె.)

కావలెను

పట్టుబట్టలు, చీరలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చులు వేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, కాంపిల్సు పంపబడును.

Alfred Palace, Ludhiana.

ఆర్యరసాయనశాల, ముక్త్యాల
ఆయుర్వేదౌషధములకునిలయము

వారికి పడినెము పట్టనీయకుము

చేతి రుమాలుపై వేపెక్సు బొట్టు వేసినదినమంతయు రక్షణ కలుగును!

జలుబుపట్టిన లక్షణములు - తుమ్ముట, గొంతు నొప్పి-క్రిములను పారద్రోలుటకు ప్రకృతి సిద్ధమైన హెచ్చరిక. పగటిపూట మీ చిన్నపిల్లల చేతి రుమాలుపైన రాత్రిట్లు తలగడపైన వేపెక్సును వేయుడు. దానివలన ముక్కు రంధ్రములలోను, శ్వాసకోశములోను క్రిములను సంహరించి వాటిని సుభ్రపరచును. సువాసన కలిగినట్టి వేపెక్సువలన జలుబు, పడిసెము శీఘ్రముగ నివారణ యగుచున్నవి. ఎల్లప్పుడు ఒకబుడ్డి మీ ఇంట నుంచుకొనుడు.

వేపెక్సు

కెమిస్టులందరి యొద్ద దొరుకును.

చక్కనైన ఆలోచన

విజయత్వమునకు రహస్యమైన కారణము!

చురుకైనమెదడు ఎల్లప్పుడు జయమునే పొందును.



ఎటువంటి ఉద్యోగమేకాని, జయము పొందుటకు చురుకైన మెదడు అత్యావశ్యకము. అయితే, జీవితమందలి అనేకవిషయములు చక్కగా పనిచేయుచున్నంత కాలము మెదడు నందు పాటవమును శేషయుండును. ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"ను సేవించిన వారి మెదడు మీ బుద్ధి బలముగలిగి చురుకుగానుండును. పొద్దుపోకుండ తినుట, రాత్రులందు ఎక్కువగా మేలుకొనియుండుట, రక్తహీనత, పిత్తము, అతిశ్రమ, కొవ్వుమంట, మతిభ్రమ, జాఠరరోగము ఇత్యాది రోగాదులచే సంభవించిన అవరులను ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్" నివారించి ఆరోగ్యమును కలుగచేయును. ఈనోస్ ప్రతిదినము సేవించుడు. తీర్థరోదన చేయుటలో, కావలసిన సంగతులు రక్షణమే చెప్పుటలో, ముఖ్యమైన పనులు చక్కగా చేయుటయందు ఆశ్చర్యమైన మార్పు కలుగుట మీరే మాడగలరు.





తీర్థమునుటకు సంబంధించి అవయవములు, ఉదరము ఈ రెండు ఎల్లప్పుడు సరియగు రక్షణలోనుండునవి. దీనిని రక్షణగా పనిచేయుచున్న ఎక్కువ శ్రద్ధయైన, ఒత్తిళ్లయిన చురుకుగా లేకున్నను మీ మెదడు పాటవమును గలిగియుండుట. ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్" విషయములు యథా ప్రకారముగా పనిచేయుటకు చేసే మరుచైన బుద్ధిని కలుగచేయును.

ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"

ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్" గాలి చొరకుండ చేయబడ్డి మూతలయల కీపాలో అడ్డుటచేత మూత రిసినను చెడిపోకుండ క్రొత్తదానివలెనుండును. డబ్బాలలో ఎప్పుడు అడ్డుటలేదు. చిన్నపైన కీపా పెట్టుట అవసరమైనప్పుడు మాత్రమే.

ఫిన్లాండు విజయం

రష్యాఫిరంగీలతో రష్యా సేనలు ఓడగొట్టబడుట

ఇటలీనుండి ఫిన్లాండుకు యుద్ధసామగ్రి ఎగుమతి

మార్గమధ్యమున జర్మని ఆటంకపరచుట

హెలిసింకి, జనవరి 8:—

సూమసాల్మి ప్రాంతమున రష్యా సేనలకు ఫిన్లాండు సేనలకు జరిగిన యుద్ధమున ఫిన్‌లాండు సేనలకు అఖండవిజయము కలిగింది. వెయ్యిమంది రష్యా సైనికులు మైదానమందు సట్టు కిరి. 102తుపాకీలు, 48 టాంకీలు 10 మరపిరంగి మోటారులు 278 మోటారుబండ్లు వెయ్యిసట్టాలు మంగు నుండు ఆహారపదార్థములు ఫిన్లాండువారు వశమైనవి. కొన్నివిమానములుకూడ ఫిన్లాండువశమైనట్లు వార్తవచ్చినది ఒకవారము దినముల క్రింద ఈ ప్రాంతమునందే జరిగిన యుద్ధమున ఫిన్లాండు సైనికులు రష్యా సేనల నోడగొట్టి తరిమివైచిరి. ఈ సమయమున రష్యావారి టాంకీలు ఫిరంగులు ఆయుధ సామగ్రి ఫిన్లాండుసేనల వశమయ్యెను. ఈ ఫిరంగులను ఈ ఆయుధసామగ్రిని ఉపయోగించి ఈ యుద్ధమున ఫిన్లాండు సేనలు విజయము గాంచినవి రష్యా ఫిరంగులనుండి ప్రేల్చబడిన మందు గుండ్లు చేతిన రష్యా విమానములనుండి రష్యా బాంబులను వేయుటవల్లను రష్యా సేనలు హతమగుచుండుట విషాదముతో కూడిన విచిత్రదృశ్యముగ నుండెను. వోకిజర్వి పరగస్సనందలి నీగు గడ్డకట్టియుండుటచే రష్యా సేనలు గడ్డకట్టిన నీటిపై విడిసియుండిరి. ఫిన్లాండు సైనికులు బాంబుల వర్షము కురిపించుటవల్ల మంచుగడ్డ కరగి వంద కొలది సైనికులు ఆయుధసామగ్రితో సహా నీటియందు మునిగిపోయిరి.

ఆయుధ సామగ్రి వస్త్రయిలను జర్మని అడ్డగించుట

లండను, జనవరి 8:—

ఇటలీనుండి ఫిన్లాండుకు రైలుమార్గమున జర్మనిమీదుగ పంపబడిన విమానములను ఆయుధసామగ్రిని జర్మని ప్రభుత్వమువారు స్వాధీనపరచుకొనిరని రూఢిగ తమకు వచ్చినది. ఆయుధ సామగ్రి బాల్టిక్ రేవులు చేరి, అచ్చటనుండి ఫిన్లాండుకుపంపబడుటకు సిద్ధముగనున్నసమయమున జర్మని అధికారులు ఈసామగ్రిని స్వాధీనపరచుకొనిరి. రష్యా, ఫిన్లాండు యుద్ధమున జర్మని ప్రభుత్వమువారు తటస్థముగ నుండుచున్నారు. ఈయుద్ధమున ఫిన్లాండుకు ఆయుధ సామగ్రిని చెర్చు విషయమున తోడ్పడుట ఉచితము కాదనియు, అందు చే జర్మని అధికారులు ఈ విధమున ప్రవర్తించిరనియు చెప్పబడుచున్నది. రష్యా ప్రభుత్వపు ఒత్తిడివల్ల జర్మనీ అధికారులిట్లు నడ్చిరని మరికొందరు తలచుచున్నారు.

సమితికి అమెరికాసందేశము

వాషింగటను, జనవరి 8:—

ఫిన్లాండుకు సహాయ మొసగవలయునని సమితి కార్యదర్శి పంపిన లేఖకు అమెరికా ప్రభుత్వమువారు ప్రత్యుత్తరమిచ్చుచు యుద్ధము ప్రారంభమైనప్పటి నుండి ఫిన్లాండుకు సహాయ మొసగు విషయమై అమెరికావారు తాత్సారము ప్రకటించుచుండిరనియు, అమెరికా రెడ్‌క్రాస్ సంఘము ఇతర సంస్థలు శక్తివంచన లేక సహాయము పంపుచున్నవని సూచించిరి.

స్వీడను వాలంటీరులు

స్టాకుహోం, జనవరి 8:—

స్వీడనునుండి వాలంటీరులు ప్రతిదినం ఫిన్లాండుకు ప్రయాణమైపోవుచున్నారు. స్వీడనునుండి ఒక అంబులెన్సు దళమును పంపుటకై కూడ ఏర్పాటులు చేయబడుచున్నవి.

బ్రిటను కార్మికపక్షమునకు ఆహ్వానము

లండను, జనవరి 8.—

ఫిన్లాండులోనిది పరిస్థితులను స్వయముగ చూచుటకు ఇరువురు ప్రతినిధులను పంపవలయునని ఫిన్లాండు కార్మిక పక్షమువారు బ్రిటను కార్మికపక్షమువారికొక ఆహ్వానం పంపిరి

రష్యాప్రజలకు ఫిన్లాండునందేశము

హెలిసింకి జనవరి 8:—

కమ్యూనిజమును విడవాడవలయునని యు, ప్రస్తుతి మురిష్యాను పాలించుచున్న కమ్యూనిస్టు నాయకులు కార్మికులకు ప్రభావము నచ్చునట్లు నాయకులు, కార్మికుల కష్టములకంటియు వీరే కారకులనియు ఫిన్లాండు రేడియోద్వారా రష్యా ప్రజలకొకసందేశము పంపబడెను.

నార్వేపత్రికవిమర్శ

ఆస్లో, జనవరి 8:—

ఉత్తర ఐరోపారాజ్యములపై జర్మని ధ్వజ మెత్తుబడుటగురించి టిడెన్నుటి పత్రిక ఈక్రింది విమర్శ ప్రకటించినది:—

ఈసంగ్రామమున ఫిన్లాండు ఓడిపోయిన, స్కాండినేవియా రాజ్యములకు గొప్పవిపత్తు ఏర్పడును కావున రష్యా విజయము కాంచకుండుటట్లు అన్నివిధముల సన్నద్ధమగుట ఉత్తర ఐరోపా రాజ్యముల విధియైయున్నది ఉత్తర ఐరోపా రాజ్యములకు జర్మనిపట్ల ద్వేషభావ మెంతమాత్రములేదు. మేము ఫిన్లాండుకు సహాయ మొసగుట జర్మనిపట్ల విరోధికార్యముగ పరిగణింప బడులేదు. ఉత్తర ఐరోపారాజ్యములను ఆక్రమించుకొను విషయమై జర్మని రష్యాలు రహస్యముగ ఒడంబడిక గావించుకొనియుండిన మాచర్య జర్మని ఆక్షేపించుట సరియగును. కాని రష్యా జర్మనీలకు ఇట్టి ఒడంబడిక యున్నదని మేము నమ్మజాలము."

నౌకాయుద్ధం

2 గంటల యుద్ధం

జర్మను జలాంతర్గామితో పోరాడిన బ్రిటిషు నావ

రియోడిజెనీరో, జనవరి 9 —

14 వేల టన్నుల ప్రమాణముగల "హెలాండు ప్లేటియెట్" అను బ్రిటిషు రహదారి నావ యూరోపునుండి అమెరికాకు ప్రయాణమై జెనెను త్రోవలో నొక జర్మను జలాంతర్గామి దానిని అడ్డగించెను. 3 సార్లు టార్పెడో ప్రయోగించెను. కాని గురి తప్పిపోయెను అందుమీద ఆ జలాంతర్గామి నీటిలోనుండి బయటకు వచ్చి ఆ బ్రిటిషు నావపై ఫిరంగులను కాల్చెను. కాని ఫలితము లేకపోయెను. బ్రిటిషునావ కూడా తిరిగి ఫిరంగులను కాల్చెను. 2 గంటలసేపు యీరీతిగా పోరాటం జరిగిన పిమ్మట ఆ జలాంతర్గామి కన్పించకుండా పారిపోయెను. ఆ బ్రిటిషు నావమీద నున్న ప్రయాణికులలోని ఒక పోర్చుగీసు దేశస్థుడు మరణించెను. ఆ బ్రిటిషు నావ సురక్షితంగా దక్షిణ అమెరికాలోని బ్రేజిలు దేశంలోని రియోడిజెనీరో అను రేవుకు చేరెను. (రూటరు)

ఫ్రాన్సులో రైలుప్రమాదము

7 గురు సోల్జర్లు మరణించిరి

19 మంది గాయపడిరి

ప్యారిసు, జనవరి 9:—

పెలవుగైకొని యుద్ధరంగమునుండి ఇండ్లకు పోవుచుండిన ఫ్రెంచి సోల్జర్లుగల ఒక రైలుబండి పోవుచుండెను. దానివెనుకనే మరొక రైలుబండి కూడా పెలవుగైకొనిపోవు సోల్జర్లతోనింపి వచ్చుచు మొదటిదాతో డీకొనెను. ప్రక్కనున్న రెండవ రైలుమార్గముమీద ఎదురుగా మరొక రైలుబండి వచ్చెను. పట్టాలుతొలగి పడిపోయిన మొదటి రైలుబండి తాలూకు పెట్టెలకు ప్రక్కలైనమీద ఎదురుగా వచ్చుచున్న రైలుబండి కొట్టుకొనెను 7 గురు సోల్జర్లు మరణించిరి. 19 మంది గాయపడిరి గత శుక్రవారంనాడు అర్లీవద్ద యీ రైలుప్రమాదం జరిగెను.

లండను, జనవరి 9:—

ఈ రైలుప్రమాదంలో బ్రిటిషు సోల్జరు లెవరును లేరు. (రూటరు)

డెన్మార్కులో యుద్ధప్రయత్నములు

సైనిక విన్యాసములు జరుగును

లండను, జనవరి 8:—

డెన్మార్కు ప్రభుత్వపు మెట్టపరాలు సైన్యమును సైనికశిక్షణమును కలిసికొంది దినములలోనే కొన్ని సైనిక యుద్ధ సాధకములను చేయును. డెన్మార్కును జర్మనికి మధ్యనున్న పరిహద్దుల వద్ద అనగా జట్లాండుకు దక్షిణముగా యీ సైనిక విన్యాసము సాధకము చేయబడును. అని డెన్మార్కు రేడియోలో ప్రకటింపబడెను. (రూటరు)

పోలెండునుండి మరలిపోయిన జర్మనులు

40 వేల మంది లాక్‌నగరానికి చేరిరి

బర్లిను, జనవరి 8:—

పోలెండు తూర్పు ప్రాంతమునందు నివాసులుగా నుండిన జర్మనులు 40 వేలమంది ఆ ప్రాంతమును ఖాళీచేసి లాడ్‌నగరమునకు విచ్చేసిరి వారిలో చాలమంది గుర్రపుబళ్లలో వచ్చిరి. లాడ్‌నగరంలో వారికి మకాములు ఏర్పాటు చేయబడెను. ఆమకాములలో వారు విడిసియున్నారు. (రూటరు)

బ్రిటిషు నౌకాదళ సేనానికి క్రొత్త ఉద్యోగం

మందుగనులకు ప్రతిక్రియాసాధనం కనిపెట్టిరి

లండను, జనవరి 8.—

బ్రిటిషు నౌకాదళము వారి వైసుఅడ్మిరలు ఉస్బర్నుగారు ఇటీవల వార్తా పరిశీలనా శాఖాధ్యక్షుడు పదవి యివ్వబడెను.

ఈపదవికి వీ రిష్టపు రాజీనామా నిచ్చిరి.

నౌకానిర్మాణసామగ్రిని తయారుచేసెడి ఒక నౌకానిర్మాణపు కంపెనీకి మేనేజింగుడైరెక్టరుగా పనిచేయుటకు ఉస్బర్నుగారు అంగీకరించిరి. మందుగనులను తొలగించుటకు తగిన ప్రతిక్రియ సాధనమును ఉస్బర్నుగారు వెనుకటి అయిరోపా సంగ్రామకాలమందు కనిపెట్టియుండిరి

వీరిస్థానే వార్తాపరిశీలనా డైరెక్టరుగా ఎవరు నియమింపబడెదరో తెలియలేదు (రూటరు)

పశ్చిమరంగం

జర్మనీ యుద్ధవ్యయం

సాలుకు 500 కోటిపౌనులు

రాజమందిరంలో ఆహారపదార్థ వ్యయం తగ్గింపబడెను

ప్యారిస్, జనవరి 8:—

వర్షము, మంచు కురియుచున్నవి. ఒక్క జర్మనువిమానము ఫ్రాన్సు తూర్పుభాగమునకు వచ్చి బేసుమూచెను. నెట్టమీదనున్న పహారా సైనికులు కోట్లకు పడమరగా దురదలోను వానలోను స్రాపులాడుచు కొంతవరకు ముందుజరేయుచు ఫ్రెంచివారి సహకారసేనలు పోరాడుచున్నవి.

జర్మను ప్రకటన

బ్రెస్లా, జనవరి 8:—

ఉభయపక్షముల సేనలను ఫిరంగులను కాల్చుచు వేసుచూచుటకు ముందుజరేయుచు పర్యాలోకనము చేయుచున్నవి. మిత్రమండలి ఫిరంగులు ఫ్రెంచివదినద్దను పెరలనది ఎసవ ప్రాంతములవద్దను ఫిరంగులను కాల్చెను. రిజ్జింజనుకు యీశాన్యప్రాంతమందు కూడ ఫిరంగులను కాల్చెను.

గోర్టుప్రభువుకు క్రొత్త బిరుదము

ప్యారిస్, జనవరి 8:—

పశ్చిమరంగంలోని బ్రిటిషు సేనలకు సేనాధిపతియగు గోర్టుప్రభువుగారికిని సర్ ఎడ్మండు అయిరన్ సైడుగారికిని ఫ్రెంచిసేనల సేనాధిపతియగు జనరలు గామెలిగారు "గ్రాండు క్రాస్ ఆఫ్ దెలీజియను" అను చిహ్నముద్రికగల గౌరవ తాంబూలమును నేడు స్వయంగావచ్చి అందజేసిరి. ఆ సందర్భమున జరిగిన విందునకు చర్చిలుగారు కూడ హాజరైయుండిరి గామెలిగారు ఉపన్యసించిరి. పటాలములు జోహారుచేసెను.

జర్మను సేనానులతో హిట్లరు సంప్రతింపు

ఫిన్లాండు యుద్ధములో జోక్యం కలుగజేసి కొన్న స్వీడెను విషయంలో జర్మనీ ఏమి చేయవలెను?

అంస్టర్డం, జనవరి 8:—

క్రిస్మసు సెలవుదినమునాటి పిమ్మట హిట్లరు తిరిగి తన సేనానులతో సంప్రదింపులు సాగించెను. ఫిన్లాండు యుద్ధములో స్వీడెను జోక్యము కలుగజేసుకొనబోరాడుచున్నందున, స్వీడెను విషయంలో జర్మనీ ఎటువంటి ధోరణి వహించవలెను; ఈ విషయమై ముఖ్యముగా ఆలోచనలు జరుగుచున్నవి. త్వరలోనే స్పష్టంగా పరిస్థితులు కొంతవరకు మార్పులు చెందగలవు.

నాజీపార్టీ ప్రభుత్వాధికార ప్రతిష్ఠా వార్షికోత్సవం యీ జనవరిమాసంలో జరుగును అప్పుడు హిట్లరు ఉపన్యసించును. ఆ ఉపన్యాస సందర్భములో ఫిన్లాండు యుద్ధము విషయములో తన కర్తవ్యమును నిర్ధారణగా చెల్లింపవలయునని కోరుచున్నారు. జర్మను పార్లమెంటు మాత్రము పనులేకుండా కూడదు. హిట్లరు ఆనాడు రేడియోలో ఉపన్యసింపవచ్చును

జర్మను యుద్ధవ్యయం

బోపెన్హాగెను, జనవరి 8:—

వెనుకటి అయిరోపా సంగ్రామమునందు జర్మనికి సాలుకు 3500కోట్ల మార్కులు చొప్పున ఖర్చుఅయ్యెను. ఇప్పుడు యీ యుద్ధంలో సాలుకు 5వేలకోట్ల మార్కులు చొప్పున ఖర్చు కావలసి యున్నది. వెనుకటి కంటె యిప్పుడెక్కువ ఖర్చు అగుటకు కారణ మేమనగా పూర్వము జర్మనుసొజ్జరు 1కి 35 మార్కులు చొప్పున జీతములు యివ్వబడెను ఇప్పుడు సోల్జరు 1కి 170 మార్కులు చొప్పున జీతము యివ్వబడుచున్నది. అదినీగాక, పోలెండుతూర్పు ప్రారంభించినప్పుడు 25 లక్షల మంది జర్మను సోల్జరు సైన్యములో చేరియుండిరి. ఇప్పుడు 45 లక్షలమంది యుద్ధమందు గలరు యున్నారు. అందుచ్చ యిప్పుడు యుద్ధమునకు సాలుకు 5వేల కోట్ల మార్కులు అనగా 500కోట్ల పౌనులు ఖర్చు అగును. జర్మను ప్రభుత్వము యొక్క సాలుసరి ఆదాయము 250 కోట్ల మార్కులు మాత్రమే యుయున్నవి కాబట్టి మిగతా 5,000 కోటి మార్కులు భర్తీ చేయుటకు జర్మనీలో క్రొత్తపన్నులను విధించవలెను పోలెండులో యుద్ధమును ప్రారంభించినప్పుడు ఆదాయపుపన్ను నూటికి 50 వంతు హెచ్చింపబడెను. పారాయుయిమీదను పొగాకు మీదను పన్ను హెచ్చింపబడెను. ఇప్పుడు యీ యుద్ధావసరము నిమిత్తము ఆదాయముమీదను, నిల్వచేసిన ఆస్తులమీదను క్రొత్తపన్నులు విధింపబడగలవు ఫీల్డు మార్షలు గోరింగుగారు యీ ఆర్థిక సంబంధమైన కట్టుబాట్లను సుస్థిరముగా చేయుటకై పూనుకొనెదరు అని "పాలిటిక్కు" అను జర్మనీపత్రికకు బర్లిను విలేఖరి వ్రాసెను.

రాజమందిరంలో ఆహార నియమములు

లండను, జనవరి 8:—

ఇంగ్లాండులో ప్రజలు ఆహారపదార్థములను నిర్ణీత ప్రమాణములో వాడుకొను చుండవలెను. అందుకొరకై ఆహారపదార్థములు ఎవరెవరు ఎంతవరకు తీసికొనవచ్చునో నిర్ణయించుచు మితాహార నిర్ణయపుకార్డులు యివ్వబడుచున్నవి. రాజుగారి యింట్లోకూడా యీ కార్డులు యివ్వబడెను. రాజదంపతులు తమ ఇద్దరు కుమార్తెలతోను సాండ్రింగహాంలోనుకాలముచేసియున్నారు. మామూలుగా వ్యాపారస్థులకు రైలుబండ్లలో తిరుగుచై యివ్వబడే కమ్మర్షియలు టికెట్లపుస్తకము వంటి ఆహారపరిమితి టికెట్లపుస్తకము రాజకుటుంబమునకు కూడా యివ్వబడెను. గత కొలదివారముల నుండియు, చక్కెర, వెన్న, మాంసము రాజమందిరములో కూడా చాలా మితంగా వాడబడుచున్నవి.

న్యూజిలాండు పటాలము బ్రిటనుకు సహాయి

లండను, జనవరి 8:—

ఫిరంగి మోటారులను ఎదిరించి పోరాడుటకు ఫిరంగుల నుపయోగించెడి న్యూజిలాండు నివాసుల పటాలమొకటి బ్రిటిషు సైన్యములో చేరి పనిచేయును. ఇంగ్లాండులోనున్న న్యూజిలాండు వాసులలో 500 మంది యీ పటాలదళములో చేరుటకు సిద్ధమైరి. మనలో కొందరుమాత్రమే యీ పటాలదళముగా తయారగుటకై నిర్ణయింపబడిరి. వారికి ఇంగ్లాండులో శిక్షణయొసంగబడును. యుద్ధానంతరం వీరు తిరిగి న్యూజిలాండు జేరి న్యూజిలాండు సైన్యములో చేరవలెను. అని లండనులోనున్న న్యూజిలాండుదేశపు హైకమీషనరుగారు ప్రకటించిరి. (రూటరు)

"కష్టకాలముముందున్నది"

బంగ్లాండులో ప్రజల ఖర్చులు చాలా తగ్గింపబడును

బ్రిటిషు ప్రధాని చెప్పదలచిన విషయములు

లండను, జనవరి 8:—

బ్రిటిషు ప్రధాని చేంబర్లేనుగారు లేపు మూడవ సూచనలో ఉపన్యసించెదరు. అప్పుడు యీ క్రింది విషయములను ప్రస్తావించెదరని తెలియుచున్నది.

కష్టకాలముంతియును ముందున్నది. కనుక ఇంగ్లాండులోని ఆహారపదార్థములను చాలా మితంగా వాడుకొనుచుండుటయే గాక, వస్త్రములను కూడా చాలా మితంగా వాడి జనులు ఉపయోగించుకొనవలెను. యుద్ధ ప్రమాద భయము మున్ముందింకను ఎక్కువ కొనగలదు. ఇంగ్లాండుకు ఇతర దేశాలనుండి ప్రజావసరముల నిమిత్తం దిగుమతియగు సరకులు కూడా తగ్గవలెను.

ఇంగ్లాండులో నిరుద్యోగుల సంఖ్యను తగ్గించుటకును, నిరుద్యోగులకు పనిపాటులను కల్పించుటకును ప్రభుత్వమువారును కార్మిక నాయకులును కలిసి ఆలోచిస్తున్నారు. 15 లక్షలమంది నిరుద్యోగులున్నారు.

స్త్రీలు కూడా చాలామంది ఫ్యాక్టరీలలో నియమింపబడుటకు అవకాశములు కల్పింపబడవలెను. ఉన్న కార్మికులచేతనే తక్కువ గంటల కాలం పనిచేయించి ఎక్కువమందిని పనిలో నియమింపవచ్చును. (రూటరు.)

బ్రిటిషు యుద్ధమంత్రి నిష్క్రమణము

తిరిగి త్వరలో మంత్రివర్గంలోకి రారు

లండను, జనవరి 8:—

బ్రిటిషు యుద్ధమంత్రి హూరోరుజెలీషాగారు తమ పదవికి రాజీనామా నిచ్చినందున నేడు యుద్ధ కార్యాలయంలోని అధికారులందరివద్దను సెలవు గైకొని వెళ్లిరి. వీరు తిరిగి శీఘ్రకాలంలోనే మంత్రివర్గంలోనికి వచ్చెదరనే మాట ఎవరును చెప్పకొనుటలేదు. హూరోరుజెలీషాగారు యిదివరలో సైనికశాఖయందు అనేక క్రొత్త మార్పులను కల్పించిరి. ఈ మార్పులన్నియు వారు స్వకీయంగా చేసినవి కాబట్టి మంత్రివర్గ మంతయును సమష్టిగా ఆమోదించి చేసినవే. కనుక హూరోరుజెలీషాగారు చేసిన ఏర్పాట్లు ఆయన వెడలిపోయి నంతమాత్రం చేత రద్దుకావు. (రూటరు)

అమెరికా నౌకాదళ నిర్మాణం

130 కోట్ల డాలరులు మంజూరు చేయబడుట

న్యూయార్కు, జనవరి 8: —

యూరోపులో జరుగుచున్న యుద్ధముకల్లను చీనా జపాను యుద్ధములవల్లను అమెరికా సంయుక్తరాష్ట్రములు తమ నౌకాదళమును నూటికి 25 వంతు హెచ్చించుటకు కనుగ్రొత్త యుద్ధనావలను నిర్మించుటకై రాబోవు సంవత్సరం 130 కోట్ల డాలరులను వెచ్చింపవలసియున్నది. కనుక యీమొత్తమును నౌకాదళ కమిటీవారు ఆమోదించ వలసినదని అడ్మిరలు స్టార్కుగారు కోరుచు చెప్పిరి. (రూటరు)

సూనరువెల్సుగారి క్రొత్తఉద్యోగం

వాషింగటను, జనవరి 8:—

యుద్ధంవలన అమెరికాలో ఏర్పడిన ఆర్థిక పరిస్థితులను పరిశీలించు నిమిత్తమై ఒక కమిటీ నియమింపబడెను. ఆకమిటీకి సూనరు వెల్సుగారు అధ్యక్షులుగా నియమింపబడిరి. వీరు అమెరికా ప్రభుత్వపు సెక్రటరీ ఆఫ్ స్టేటుగా నున్నారు. (రూటరు)

కెయినోసాకి సంభాషణలు

సైనికపు టొడంబడిక కుదిరినదను వదంతి

రుమేనియాకు సీనరుగయాడ హెచ్చరిక

రోము, జనవరి 8 —

జెనీవులో కౌంటు కెయినో, సాకిగారు జరిపిన సంభాషణల ఫలితముగ ఇటలీ హంగేరీల సైనికపు టొడంబడిక కుదిరినదని న్యూయార్కునుండి వైరులెస్ ద్వారా వార్త వచ్చినది. కాని ఈ విషయమై హోరోరుమనందలి అధికారులు ఏమియు చెప్పుటలేదు. రష్యాగాని జర్మనిగాని హంగేరిపై దాడి జరిపిన హంగేరికి సైనిక సహాయ మొసగ ఇటలీ అంగీకరించినదనియు, కౌంటు సాకిగారు హంగేరిప్రభువియితో ఆ ఒడంబడిక గురించి ఆలోచనలు సలిపి మరల ఇటలీకి వచ్చెదరనియు న్యూయార్కు వార్తలవల్ల తెలియుచున్నది. కౌంటు కెయినోగారు ఏప్రిలు నెలలో బుకారెస్టు వచ్చెదరని తెలియుచున్నది.

సీనరుగయాడవ్యాఖ్య

రోము, జనవరి 8:—

డిఇటాలియా పత్రికలో సీనరుగయాడగారి క్రిందివ్యాఖ్య ప్రకటించిరి: ... ఇటలీ ప్రభుత్వమువారు అనుసరింపదలచిన విధానములకు తోడ్పడ హంగేరి ప్రభువ్యమువారు అంగీకరించియున్నారు, యుద్ధము బాల్కనురాష్ట్రములను ప్రవేశింపకుండునట్లు చేయ ఇటలీ సంకల్పించుకొనియున్నది. కావున బాల్కను రాజ్యములు తమలో తమకు గల భేదములను తొలగించుకొనుట అవసరము. రుమేనియా హంగేరీలకు గల తగాదాలను రుమేనియా ప్రభుత్వమువారు హంగేరితో పరిష్కారము గావించుకొని ఇతర రాజ్యములు ఈవిషయమున జోక్యము కలుగజేసికొనుటకు అవకాశ మివ్వకుండుట భాగ్యము.

ప్రత్యేకాధికారముల శాసనము

సుప్రీంకోర్టుకు పంపబడుట

ఐర్లాండు అధ్యక్షుని నిర్ణయము

డబ్లిను, జనవరి 8:—

దౌర్జన్యమును అణచుటకు ప్రభుత్వమునకు ప్రత్యేకాధికారముల నిచ్చుచు ఒకశాసనము ఐరాండు పార్లమెంటుసభలో ఆమోదింపబడెను. ఐర్లాండు రాజ్యాంగ నిర్మాణసూత్రములకు ఈ శాసనము విరుద్ధముగ నున్నదాయను విషయమై నిర్ణయ మొసగవలయునని కోరుచు ఈ చట్టమును ఐర్లండు అధ్యక్షుడు డాక్టరు హైసుగారు సుప్రీం కోర్టువారికి పంపిరి. ఈ విషయమున నిర్ణయము గావించుకొనుటకు పూర్వము, అధ్యక్షుడు కౌన్సిలు ఆఫ్ స్టేటువారిసలహా పొందిరి. ఈ సందర్భమున కాస్టిల్రియుపక్షమునకు చేరినవారిని 6 మందిని కౌన్సిలు ఆఫ్ స్టేటు సభ్యులుగ అధ్యక్షుడు నియమించుటచే ఈ చట్టమును అమలు నందుంచు విషయమున ప్రభుత్వమువారు ఆహోజిమను వర్గపు సహకారము కోలేదరనియూ, అవసరమైనచో కొయలీషను మంత్రివర్గము కూడ ఏర్పరుపబడునని తెలుపబడుచున్నది

చైనాలో నూతన కేంద్ర ప్రభుత్వము

జపాను ప్రకటన

టోకియో, జనవరి 8:—

చైనాలో నూతన కేంద్రప్రభుత్వ మేర్పరచు విషయమున వాంగుచింగు లీగారికి అన్నివిధముల తోడ్పడ జపాను ప్రభుత్వమువారు తీర్మానించుకొనినట్లు ఒక ప్రకటన గావింపబడినది. వాంగుచింగుగారు పీకింగు నాన్‌కింగు ప్రభుత్వముల ప్రధానులతో కలసి ఈనెల 15 వ తేదిని సాంగుహేలో సమావేశమై ఈ విషయమై తగు నిర్ణయములను గావించెదరు.

బర్లిను మాస్కో వైమానిక సర్వీసు

మాస్కో, జనవరి 8:—

బర్లిను మాస్కో నగరములమధ్య వైమానిక సర్వీసు నడుపుటకు అన్ని ఏర్పాటులు గావింపబడినవి మాస్కోనుండి ఈ సర్వీసుకు సంబంధించిన మొదటి విమానము నేడిదినము బర్లినుకు ప్రయాణమైనది. బర్లినునుండి 12 వ తేదిని మాస్కోకు ఒక విమానము బయలుదేరును. మిన్సుకు కోనిసుబర్గు డాంజిగు నగరములమీదుగ ఈ విమానములు నడుచును. జనవరి 21 వ తేది నుండి ఈ సర్వీసు క్రమముగ జరుగును.

బ్రిటను ఫ్రాన్సు టర్కీ వర్తకపు ఒడంబడిక

పారిసు, జనవరి 8:—

బ్రిటను ఫ్రాన్సు టర్కీలు గావించుకొనిన వర్తకపు ఒడంబడికపై సంతకాలు జరిగినవి. (రూటరు)

నౌకా విఘాతములు

ఒక బ్రిటిషుస్టీమరు నష్టమగుట

మరొక బ్రిటిషునావపై జర్మను బాంబులు

లండను, జనవరి 8:—

"ఫ్రెడింగటనుకోర్టు" అను 5 వేల టన్నుల బ్రిటిషుస్టీమరు ఇంగ్లాండుకు ఆగ్నేయదిశగా నున్న అకస్మాత్తుగా ప్రేలి 10 నిమిషములలో మునిగెను. ఆ నావలోని నావికులు 34 మంది రక్షింపబడిరి. ఆ నావమీద పనిచేయు ఒక కుర్రవాడు ఆ ప్రేలుడువల్ల అకస్మాత్కరంగా గాలిలోకి 20 అడుగుల ఎత్తున ఎగిరి తిరిగి నావమీదనే పడెను. కాలుమాత్రము విరిగెను.

మరొక బ్రిటిషునావ

లండను, జనవరి 9:—

కిరసనాయిలు రవాణాచేయునట్టి బ్రిటిషు నావ పోవుచుండగా దానిమీద జర్మను విమానము 8 బాంబులువేసెను. ఒక్కటి మాత్రము నావమీదపడెను. నావలోని వైర్లెసు యంత్రము పాడయ్యెను. అటు పిమ్మట ఆ విమానం ఆ నావమీద ఫిరంగులను కాల్చెను. జనసష్టమేమిటంటే ఆనావమీదనుండి ఆవిమానము మీదకు ఫిరంగులు కాల్చబడెను. ఆ విమానమునకు దెబ్బతగిలెనో లేదో తెలియదు. ఆవిమానం మబ్బులలోనికి పోయి మాయమయ్యెను.

(రూటరు)

ఇంగ్లాండులో ప్రజారక్షణము

110 లక్షల మందికి

రక్షణ సౌకర్యములు చేయబడెను

లండను, జనవరి 8:—

సర్ జాన్ అండర్సనుగారు గ్లాస్గో నగర సీం దుపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

ఇండ్లలో కాపురమున్నవారికి ఇండ్లపైన ఉక్కు ఆచ్ఛాదనములు చాలవరకు ఏర్పాటు చేయబడెను. 110 లక్షలమంది జనులకు యీరీతిగా రక్షణ సౌకర్యా కలుగజేయబడెను. రాత్రి వేళలందు దీపాలు ఆర్పివేయబడుట చాలా అవసరము ఈ పద్ధతి అమలులోనే యుండవలెను. ప్రజారక్షణావసర కార్యములకై పనిచేయు నాలండీరులు ఇంకను ఎక్కువమంది కావలెను యుద్ధం భీకరంగా సాగినప్పుడు మనంచేసిన బందోబస్తులు చాలా ఎక్కువగా నేచేసినామని ప్రజలు గ్రహింపగల్గుదురు. (రూటరు)

అమెరికాలో ఆస్ట్రేలియారాయబారి

ఆస్ట్రేలియాలో అమెరికారాయబారి

వాషింగటను, జనవరి 8:—

ఆస్ట్రేలియాలో అమెరికా ప్రభుత్వరాయబారిగా క్లారెన్సుగాస్‌గారు నియమింపబడిరి. వీరి వసతికు వైనాలో పాంగైలో కాన్సులు జనరలుగా పనిచేసిరి.

అమెరికాలో ఆస్ట్రేలియా ప్రభుత్వరాయబారిగా కాసీగారు నియమింపబడిరి. వీరు ఆస్ట్రేలియాలో సహాయ శాఖామంత్రిగా పనిచేయుచుండిరి. అమెరికాలో ఆస్ట్రేలియారాయబారి నియమింపబడుట యిదియే మొదటిసారి. న్యూజిలాండులో అమెరికనురాయబారి లేడు బ్రిటిషు ఆధినివేశరాజ్యాలలో ఇదిఒక్కటే అమెరికాలో తనరాయబారిని నియమించలేదు.

(రూటరు)

జపానులో ఆస్ట్రేలియా రాయబారి

ఆస్ట్రేలియా ప్రధాని యుపన్యాసము

కాన్బెరా, జనవరి 8:—

ఆస్ట్రేలియా ప్రధానియగు మెంజీసుగారు అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిగా కాసీగారిని నియమించడమైనదని ప్రకటించుచు ఇట్లు చెప్పిరి. జపాను దేశంలోకూడా ఆస్ట్రేలియా రాయబారిని నియమించే విషయమై ఆలోచించుచున్నాము. పసిఫిక్కు సముద్రములో ఆస్ట్రేలియా ఉండడంచేత పసిఫిక్కు సముద్రంలో నున్న యితర రాజ్యాలతో ఆస్ట్రేలియా రాజకీయ వ్యవహార సంబంధములను కలిగి రాయబారములను జరుపుచుండవలసిన అగత్యం కలదు.

(రూటరు)

ఫ్రెంచి ప్రధానికి ప్రమాదము

తిరిగి యుద్ధకార్యాలయమునకు వెళ్లిరి

ప్యారిస్, జనవరి 8:—

నిన్న సాయంకాలం ఫ్రెంచి ప్రధానియగు డెలాడీరుగారికి ప్రమాదం సంభవించెను. పాదము వద్ద ఎముకవిరిగెను. కాని కట్టుకట్టుటవల్ల స్వస్థత కలుగుచున్నది. డెలాడీరుగారు తిరిగి యుద్ధకార్యాలయమునకు వెళ్లి పనిచూచుకొనుచున్నారు. (రూటరు)

గ్రామోద్ధరణం

"బౌద్ధబ్రహ్మ" ప్రబోధం

18-వ ఆంధ్ర రాష్ట్రీయ రాజకీయ మహాసభ

దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి ప్రారంభోపన్యాసము

(ప్రత్యేక విలేఖరి)

ఏలూరు, జనవరి 9:—

నేడిచట సమావేశమైన ఆంధ్ర రాష్ట్రీయ మహాసభను ప్రారంభించుచు "బౌద్ధబ్రహ్మ" శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిట్లు చెప్పిరి:—

భారతదేశ కల్యాణమునకయి అహోరాత్రములు శ్రమించు ఆంధ్రదేశనాయకులు, నేతలు, యోధులు నేడిచట సమావేశమగుట ముదావహము! దాస్యగ్రస్తమగు జాతి తనయందు నిద్రాణమయియున్న శక్తిని జేకొత్తించుకొనుటకు అపుడపుడు జిల్లా సమావేశమయి జాతీయసమస్యను గుఱించి చింతించుట వాంఛనీయము. యావాంధ్ర ఆంధ్రతేజము, మాస్తిభవించిన ఆంధ్రపౌరుషము, కరదుగట్టిన తెలుగువారి బలిదానశక్తి అనదగు ఆంధ్రకేసరి అధ్యక్షుని సమున్నతిపీఠము నకు ప్రణమిల్లుట కొంతేలేనువ మందుచున్నాను. యువకుడను, అనుభవహీనుడను కాని దేశ సేవకుడను. ఇట్టి నాకు ఈ మహాసభకు ప్రారంభోపన్యాసము గావించు సదవకాశము కల్పించిన సన్మానసంఘమునకు నమస్సులు.

పశ్చిమగోదావరి మండలము దేశస్వాతంత్ర్య సమరమున ముందంజవేసి ప్రఖ్యాతిని గడించినది. గత సత్యాగ్రహయుద్ధములో ఈ మండలమందలి యువతీయువకులుచూపిన ధైర్యస్థైర్యములు, ఆత్మబలిదానము ప్రశంసాపాత్రములు! జాతీయభావ మీటీమను ప్రజ్వరిల్లు చున్నదనుటకు సందేహము లేదు. జాతీయ పోరాటమునందు నిండు మగటిమిని ప్రదర్శించిన ఈ ప్రాంతమున ప్రపంచమంతయు కల్లోలమందున్న పరిస్థితులలో ఆంధ్ర జాతీయవాదులు సమావేశమగుటయందు చాల ప్రయోజనమున్నది.

చిరకాల తపస్సు

అనాది సిద్ధముగ విశ్వవిఖ్యాతినందిన మనదేశ మెన్నడో పరగాజుల వశమయినది. తదాదిగ మనజీవితము బానిసతనమున తెల్లవారినది. మన పౌరుషము, విజ్ఞానము, సంపదలు, జాతీయ ప్రాభవము నశించినవి. వేయేల! భారతీయుల సర్వతోముఖ జీవనసర్వస్వము విచ్ఛలవిడికగ కొల్లగొట్టబడినది. గర్జీవమయి లోనయూ పిరితో నున్న మనజాతిని సముద్ధరింప మహాపురుషులు 52 సం॥రములు ఏకధాటిని శ్రమించిరి. ఈ శ్రమ సామాన్య కష్టనష్టములతో గాక రక్త బలిదానముతో ముగిసినది. ఎన్నెన్నియో సంస్కరణములకయి పెనగులాడిన భారతీయులు రాజకీయ భావ పరిణామము పరిపక్వమగుపరికి నారి ఆశయము సంపూర్ణ స్వాతంత్ర్యముగ మారినది సంపూర్ణ స్వాతంత్ర్యము, పూర్ణ స్వరాజ్యము స్వాతంత్ర్యోపాసులకు తారక మంత్రము లయినవి. గాంధి నాయకత్వమున 1920 సంవత్సరమునుండి 30 వ సంవత్సరము వఱకుగల వ్యవధిలో జాతీయోద్యమము కాంగ్రెసు పేరిట పట్టణములనుండి పల్లెల దాకా వ్యాపించినది. నగరములందలి విద్యావంతులేగాక, పల్లెలందలి నిరక్షరులు సమాన్యులు తమ అన్నమునకు విద్యాసమస్యను పరిష్కరించుటకు కంకణము కట్టినది కాంగ్రెసు సంస్థయని గ్రహించిరి. ప్రజాస్వామ్యమును గౌరవించుమని ప్రగల్భములు పలుకు బ్రిటిషువారి వాగ్దానములు ఎండమావులగుటచే కాంగ్రెసు గాంధి నాయకత్వమున 3 సంవత్సరములు ఏకధాటిగ సామ్రాజ్యతృష్ణ తీరని బ్రిటిషు ప్రభుత్వముతో శాంతి సమరము జరిపి, లోకమున కొక అపూర్వ సత్యాగ్రహ రాజనీతిని ప్రదర్శించినది. సత్యాగ్రహ యుద్ధమున హోరా హోరీగ పోరాడిన కాంగ్రెసు కమారమి నాలుగు సంవత్సరములు సత్యాగ్రహ యుద్ధమును నిలిపి ఇంకను ఆత్మ బలిదానమున జనుకంజ నేయుచున్న జాతి యందు నిత్య ప్రబోధము చేసూతన చైతన్యము నుద్దీపింపజేయ కృషి సలిపినది. 1937 వ సంవత్సరమున కమారమి అర్ధశతాబ్ది భారతజాతి కొనించిన రాజకీయ తపస్సునకు ఫలితము, నిస్సారమగు రాష్ట్రీయ స్వాతంత్ర్యము సిద్ధించినది.

రాష్ట్రీయ ప్రభుత్వములు

కాంగ్రెసులో అతివాదులు రాష్ట్రీయ స్వాతంత్ర్యమును నిరసించిరి జాతిప్రాణమును కాపాడగల ముఖ్య సమస్యలను పరిష్కరింప జాలనిదీనిని పరిత్యజింపనోరిరి. జాతి మేల్కొంచి ప్రాణముకంటె,మానమనే ఘనముగ మన్నించి త్యాగమొనరింప ముందంజ వేయు వఱకు రాష్ట్రీయ స్వాతంత్ర్యము నుపయోగించుకొనుట కంటె వేఱు శరణ్యములేదని కాంగ్రెసులోని మితవాదులు శాసనసభాప్రవేశమున కియ్యకొనిరి. ఎన్నికల రంగమునుట్టుకు దేశీయులన్నిరాష్ట్రీయులందు అత్యుత్సాహము ప్రదర్శించి కాంగ్రెసునకు దిగ్విజయము కలిగించిరి కాంగ్రెసు గుండు భిఆసేతు హిమాచలము ప్రతిధ్వనించినది. కాంగ్రెసువారు ప్రభుత్వభాగ్యతిను కహించిన రెండున్నర సంవత్సరముల కాలములో యథాశక్తి ప్రజాహితమునకయి పాటుపడిరి. ఇండియా చట్టము అనుమతించినంతవఱకు కాంగ్రెసు మంత్రులు ప్రజాహితకరము లగు చట్టములను నిర్మించిరి. వారెంత కృషిసలిపినను, శాసనసభలకు నెలుపలమున్న తీవ్రవాదులను సంతృప్తి పఱచజాలకపోయిరి. జాతి ఆకటిచిచ్చు కోర్వలేక, గర్భవారిద్ర్యమున క్రుంగి కృశించుచు, మానవ సహజములగు సకలస్వత్వముల గోల్పోయి ఆక్రందించుచుండ, నిస్సారమగు రాష్ట్రీయ స్వాతంత్ర్యము ప్రజలకు గావింపగలమేలు, సంతృప్తి కలిగింపజాలక పోయినది. బలిదానమునకు వెనుకంజ వేయని యోధులు, సింహకిశోరములు ప్రపంచమందలి ఇతర దేశముల స్వాతంత్ర్య భావీకరణ దీప్తిని గాంచును, రాష్ట్రీయ స్వాతంత్ర్యమను గ్రుడ్డి దీపకళికను గాంచి సంతుష్టులు కాజాలరయిరి. కాంగ్రెసు మంత్రులు తమ పరిపాలన కాలములో త్వరితగతిని తాము గావింపగలచిన ప్రజాశ్రేయస్కరములను చట్టములు కావించి యుండిన ప్రజామోదము హెచ్చుగ నుండి యుండెడిది. భారతజాతి విశేషముగ ఏడులక్షల పల్లెటూళ్లయందు నివసించుచున్నది. పల్లెటూరు, జాతికి ఆయువుపట్టు. అతివాదులలోగల అసంతృప్తి ఇట్టి పల్లెటూళ్లలో కాస్తోగ కర్షకులకు సంతుష్టి కలిగియుండిన తమ్మూలమున కొంత శమించియుండెడిది. కాంగ్రెసు మంత్రులు అకాలమున గద్దెదిగుటచే జాతికి చెప్పదగిన గొప్పమేళ్లు ఏవియును చేకూర్చజాలకపోయిరి.

మంత్రుల రాజీనామాలు

గణనాతిపరాని సంస్కరణలు కాంగ్రెసు ప్రభుత్వము కొన్ని గావింపకపోలేదు. కాని వార్ధా విద్యావిధానము, మద్యపాన నిషేధము, జగిత్యాల సత్యాగ్రహము మొదలగు కార్యములు ప్రజాహృదయమునకు జరుగుచున్న కాలము మార్పు చెందినది. ప్రజలు ఋణనివారణ నష్టము వంటి శాసనముతో సంతృప్తిచెందవలసి వచ్చినది. వృష్టి పరిణామము ననుసరించి జాతుల భాగ్యాభాగ్యములు మారుచుండుటను ప్రపంచ చరిత్ర వ్యక్తము చేయుచున్నది. జీవన సంగ్రామములో కుర్చలుడు బలాఢ్యునిచే జిక్కి నాని కాహార మగుచున్నాడు. మానవులమధ్య గల సంఘర్షణము పరస్పర పీడనమునకు హేతువగు ప్రపంచ శాంతిని భంగపఱచినది. రమారమి ఏడు సంవత్సరములనుండి విశ్వరంగమంతయు భయంకరయుద్ధములకు నిలయమయి అశాంతి తీతికనాలాపింపగడంగినది. కాంగ్రెసు ప్రభుత్వకాలమునసే, కుటిలరాజనీతియం దారితిక బ్రిటిషు ప్రభుత్వము సామ్రాజ్యతృష్ణాఫలితముగ ప్రపంచ యుద్ధమున కీడ్వబడినది. బ్రిటిషు ప్రభుత్వము యుద్ధరంగమున కాలిడినంతనే భారతదేశమున తా నంతకు పూర్వమవలంబించిన వైఖరియందు మార్పును జూపింపసాగినది. భారతీయులకు ముప్పును గలిగించు ప్రపంచయుద్ధమున మన ధన మాన ప్రాణముల మన సమ్మతిలేకయే వెచ్చింప సంకల్పించినది. ఈ నాలుగు సంవత్సరముల కాలములో బలీయములయిన జాతులు దుర్బలములగు జాతులతో కావించిన యుద్ధములన్నియు సామ్రాజ్య తృష్ణయొక్క వైరవిహారములని చెప్పక తప్పదు. రక్తపిపాస, ధనకాంక్ష, సామ్రాజ్యతృష్ణగల నాగరికత్వ ప్రజాస్వామికము 'విశ్వసభ్యత' అను చిలుకపలుకులు పలుకులు పలికినను వాని లక్ష్యము దోపిడి యని వచింపక తప్పదు. బ్రిటిషుప్రభుత్వము ప్రపంచ మందలి అసహాయములగు ప్రజాస్వామికముల సంరక్షణమును పేరిట స్వలాభాపేక్షచే కావించుచున్న నిర్దాక్షిణ్యకిరాతక యుద్ధమున తిన తిండిలేక, కట్ట బట్టలేక, గౌరవములేక జీవచ్ఛవముగ మనుచున్న భారతీయుల కేటి సంబంధము?

రాష్ట్రీయ ప్రభుత్వములు ఈ భయంకర సామ్రాజ్య యుద్ధమునకు వ్యతిరేకముగ నడచుకొనలేనప్పుడు జాతిగౌరవముకొరకు ఆపదలను త్యజింపక గత్యంతరములేదు నిస్సారము రాష్ట్రీయస్వాతంత్ర్యమే మన జీవనలక్ష్యము కాదు. సంపూర్ణ స్వరాజ్యసిద్ధి కిది ఒక సామాన్య సోపానము. కాంగ్రెసు, గాంధి మహాత్ముడు 'ప్రజాస్వామికమన్న తమ కెంతయో గౌరవము' కలదని ప్రగల్భములు పలికిన బ్రిటిషువారిని భారతదేశమున నేలు ప్రజాతంత్రము నీయరాదని ప్రశ్నించు ప్రశ్నకు ఆత్మగౌరవభంగకరమగు సమాధానము నొసంగిరి. మాయమాటలచే మోసపుచ్చజూచిరి. భారతజాతీయప్రతిష్ఠను కాపాడవలసిన కాంగ్రెసు మంత్రు లిట్టిస్థితిలో రాజీనామా లొసంగక తప్పినదికాదు.

రాజీనామాలకు బిడప

మంత్రులు రాజీనామాలొసంగిరి. వాగ్వివాదములు కర్తవ్యమునుగుఱించి దేశమందంతట చెలరేగినవి. కాని, కర్తవ్యము నిర్ణయముకాలేదు. కాంగ్రెసు మంత్రులపరిపాలనమునకు బూర్వము కాంగ్రెసు ప్రచారము, నిర్మాణ కార్యక్రమము, పల్లెటూళ్లలో మేలుకొలుపు.అనంతముగ జరిగినది కాంగ్రెసు మంత్రులు గద్దెనెక్కియున్న రెండున్నర సంవత్సరములకాలములో కాంగ్రెసు సంఘములందు చీలికలు హెచ్చినవి. కాంగ్రెసువారు కాంగ్రెసు సంఘములయొక్క ఎన్నికలు, ఎన్నికతగాయిదాలు, తగాయిదాల తీర్పులు, మంత్రుల సంచారములలో వారివెంట తిరుగుట, మున్నగు వానితో కాలమును వెళ్ళదుచ్చిరని విమర్శించుటకు చింతిల్లుచున్నాను. అతివాదుల మితవాదుల మధ్యగల భేదాభిప్రాయము కాంగ్రెసు ప్రతిష్ఠను, బలమును క్షీణింపజేయుటకు తెస్తుదీనినది. మంత్రులుకూడ గద్దెలను వీడి మునుపటి సామాన్య సైనికులతో జేరి పిమ్మటకూడ కాంగ్రెసు రాజకీయ రంగమున ఎప్పటి మాంద్యము, స్తబ్ధతలే నిలబడియున్నవి. కాని ప్రజాశక్తిని మేలుకొలిపి మూర్తీభవింపజేయు గల చైతన్యము కలిగినట్లు కానరాదు. బ్రిటిషు ప్రభుత్వము, బ్రిటిషు రాజకీయ వేత్తలు, పత్రికలు మన హక్కుకయి పోరాడుటయందు సంకోచించు మన కన్నీళ్ళను దుడుచుటయందు కాలముచిచ్చినవి. అల్పసంఖ్యాకుల సమస్య, హిందూ మహమ్మదీయ సమస్య, సంస్థానముల సమస్య తమ దౌర్బల్యమున కాటంకములుగ నిలిచినవని సాకులు చెప్పు బ్రిటిషు కుటిల రాజనీతి సుపన్న మసువరకు కాంగ్రెసు యోధులు అస్త్రసన్యాసము గావించి ఉత్తర కుమార ప్రతిజ్ఞను గావించుచుండవలసినదేనా? సైనికుల మన మయం దెంత ఉత్సాహమున్నను సుశిక్షితులు మనుటచే నీజానిగర్జన నాలింపనిదే కయ్యమునకు కాలుదువ్వజేసుకున్నారము.

గుణపాఠము

రక్తపిపాసగల తోడేలు సాధువగు మేకపిల్లకు సంతుష్టినికలిగించుట గగనము సుమము! సామ్రాజ్యతత్వము ప్రజాస్వామికమును పాట్టబెట్టుకొనునదే బలిసి పుయిగ జీవింపజేరదు. ఈ రెండు తత్వములకు సమన్వయము, సామరస్యము కలిగింపబూనుగాజ్ఞాంగదేత్తలు మతిమాలిన ఊహాపరులు దుర్భలుడు చేసులు జోడించి ఈ సంక్షుభితమైన జగత్తులో పాంచునది హుళక్కి. కాలూని నిలిచి, పోరాడి, తనహక్కును సంపాదించుకొనుట నవయుగధర్మము. మనకంటెగలయెరుటనే మహాధ్యక్షం కరి సామ్రాజ్యవిశాచము కావించిన ఘోరకిరాతక కళాచికొట్టహాసములు అనుక్షణము మన విద్యావిధానము, మద్యపాన నిషేధము, జగిత్యాల సత్యాగ్రహము మొదలగు కార్యములు ప్రజాహృదయమునకు జరుగుచున్న కాలము మార్పుచెందినది. ప్రజలు ఋణనివారణ నష్టము వంటి శాసనముతో సంతృప్తిచెందవలసి వచ్చినది. వృష్టి పరిణామము ననుసరించి జాతుల భాగ్యాభాగ్యములు మారుచుండుటను ప్రపంచ చరిత్ర వ్యక్తము చేయుచున్నది. జీవన సంగ్రామములో కుర్చలుడు బలాఢ్యునిచే జిక్కి నాని కాహారమగుచున్నాడు. మానవులమధ్య గల సంఘర్షణము పరస్పర పీడనమునకు హేతువగు ప్రపంచ శాంతిని భంగపఱచినది. రమారమి ఏడు సంవత్సరములనుండి విశ్వరంగమంతయు భయంకరయుద్ధములకు నిలయమయి అశాంతి తీతికనాలాపింపగడంగినది. కాంగ్రెసు ప్రభుత్వకాలమునసే, కుటిలరాజనీతియం దారితిక బ్రిటిషు ప్రభుత్వము సామ్రాజ్యతృష్ణాఫలితముగ ప్రపంచ యుద్ధమున కీడ్వబడినది. బ్రిటిషు ప్రభుత్వము యుద్ధరంగమున కాలిడినంతనే భారతదేశమున తా నంతకు పూర్వమవలంబించిన వైఖరియందు మార్పును జూపింపసాగినది. భారతీయులకు ముప్పును గలిగించు ప్రపంచయుద్ధమున మన ధన మాన ప్రాణముల మన సమ్మతిలేకయే వెచ్చింప సంకల్పించినది. ఈ నాలుగు సంవత్సరముల కాలములో బలీయములయిన జాతులు దుర్బలములగు జాతులతో కావించిన యుద్ధములన్నియు సామ్రాజ్య తృష్ణయొక్క వైరవిహారములని చెప్పక తప్పదు. రక్తపిపాస, ధనకాంక్ష, సామ్రాజ్యతృష్ణగల నాగరికత్వ ప్రజాస్వామికము 'విశ్వసభ్యత' అను చిలుకపలుకులు పలుకులు పలికినను వాని లక్ష్యము దోపిడి యని వచింపక తప్పదు. బ్రిటిషుప్రభుత్వము ప్రపంచ మందలి అసహాయములగు ప్రజాస్వామికముల సంరక్షణమును పేరిట స్వలాభాపేక్షచే కావించుచున్న నిర్దాక్షిణ్యకిరాతక యుద్ధమున తిన తిండిలేక, కట్ట బట్టలేక, గౌరవములేక జీవచ్ఛవముగ మనుచున్న భారతీయుల కేటి సంబంధము?

రాష్ట్రీయ ప్రభుత్వములు ఈ భయంకర సామ్రాజ్య యుద్ధమునకు వ్యతిరేకముగ నడచుకొనలేనప్పుడు జాతిగౌరవముకొరకు ఆపదలను త్యజింపక గత్యంతరములేదు నిస్సారము రాష్ట్రీయస్వాతంత్ర్యమే మన జీవనలక్ష్యము కాదు. సంపూర్ణ స్వరాజ్యసిద్ధి కిది ఒక సామాన్య సోపానము. కాంగ్రెసు, గాంధి మహాత్ముడు 'ప్రజాస్వామికమన్న తమ కెంతయో గౌరవము' కలదని ప్రగల్భములు పలికిన బ్రిటిషువారిని భారతదేశమున నేలు ప్రజాతంత్రము నీయరాదని ప్రశ్నించు ప్రశ్నకు ఆత్మగౌరవభంగకరమగు సమాధానము నొసంగిరి. మాయమాటలచే మోసపుచ్చజూచిరి. భారతజాతీయప్రతిష్ఠను కాపాడవలసిన కాంగ్రెసు మంత్రు లిట్టిస్థితిలో రాజీనామా లొసంగక తప్పినదికాదు.

రాజీనామాలకు బిడప

మంత్రులు రాజీనామాలొసంగిరి. వాగ్వివాదములు కర్తవ్యమునుగుఱించి దేశమందంతట చెలరేగినవి. కాని, కర్తవ్యము నిర్ణయముకాలేదు. కాంగ్రెసు మంత్రులపరిపాలనమునకు బూర్వము కాంగ్రెసు ప్రచారము, నిర్మాణ కార్యక్రమము, పల్లెటూళ్లలో మేలుకొలుపు.అనంతముగ జరిగినది కాంగ్రెసు మంత్రులు గద్దెనెక్కియున్న రెండున్నర సంవత్సరములకాలములో కాంగ్రెసు సంఘములందు చీలికలు హెచ్చినవి. కాంగ్రెసువారు కాంగ్రెసు సంఘములయొక్క ఎన్నికలు, ఎన్నికతగాయిదాలు, తగాయిదాల తీర్పులు, మంత్రుల సంచారములలో వారివెంట తిరుగుట, మున్నగు వానితో కాలమును వెళ్ళదుచ్చిరని విమర్శించుటకు చింతిల్లుచున్నాను. అతివాదుల మితవాదుల మధ్యగల భేదాభిప్రాయము కాంగ్రెసు ప్రతిష్ఠను, బలమును క్షీణింపజేయుటకు తెస్తుదీనినది. మంత్రులుకూడ గద్దెలను వీడి మునుపటి సామాన్య సైనికులతో జేరి పిమ్మటకూడ కాంగ్రెసు రాజకీయ రంగమున ఎప్పటి మాంద్యము, స్తబ్ధతలే నిలబడియున్నవి. కాని ప్రజాశక్తిని మేలుకొలిపి మూర్తీభవింపజేయు గల చైతన్యము కలిగినట్లు కానరాదు. బ్రిటిషు ప్రభుత్వము, బ్రిటిషు రాజకీయ వేత్తలు, పత్రికలు మన హక్కుకయి పోరాడుటయందు సంకోచించు మన కన్నీళ్ళను దుడుచుటయందు కాలముచిచ్చినవి. అల్పసంఖ్యాకుల సమస్య, హిందూ మహమ్మదీయ సమస్య, సంస్థానముల సమస్య తమ దౌర్బల్యమున కాటంకములుగ నిలిచినవని సాకులు చెప్పు బ్రిటిషు కుటిల రాజనీతి సుపన్న మసువరకు కాంగ్రెసు యోధులు అస్త్రసన్యాసము గావించి ఉత్తర కుమార ప్రతిజ్ఞను గావించుచుండవలసినదేనా? సైనికుల మన మయం దెంత ఉత్సాహమున్నను సుశిక్షితులు మనుటచే నీజానిగర్జన నాలింపనిదే కయ్యమునకు కాలుదువ్వజేసుకున్నారము.

గుణపాఠము

రక్తపిపాసగల తోడేలు సాధువగు మేకపిల్లకు సంతుష్టినికలిగించుట గగనము సుమము! సామ్రాజ్యతత్వము ప్రజాస్వామికమును పాట్టబెట్టుకొనునదే బలిసి పుయిగ జీవింపజేరదు. ఈ రెండు తత్వములకు సమన్వయము, సామరస్యము కలిగింపబూనుగాజ్ఞాంగదేత్తలు మతిమాలిన ఊహాపరులు దుర్భలుడు చేసులు జోడించి ఈ సంక్షుభితమైన జగత్తులో పాంచునది హుళక్కి. కాలూని నిలిచి, పోరాడి, తనహక్కును సంపాదించుకొనుట నవయుగధర్మము. మనకంటెగలయెరుటనే మహాధ్యక్షం కరి సామ్రాజ్యవిశాచము కావించిన ఘోరకిరాతక కళాచికొట్టహాసములు అనుక్షణము మన మేలుకొలుపుకిరులుగ ఉపకరించు గలవు. [illegible] గలసినపుడు, స్వేచ్ఛయు [illegible] నిరాశ్రయులు [illegible] మంటగలసినపుడు, [illegible] గలిసిన తరుణమున, పైనా ఆర్తనాదము ఆకసమును చిల్లులువడజేసినపుడు స్వాతంత్ర్య పిపాస, కేళాభిలాషము, ఆత్మగౌరవముగల ఏ భారతీయుడు సామ్రాజ్య పిశాచముక్కు ఘోరదాస్య భావమును గ్రహింపకుండగలడు? మానవనాగరికత పరిణామముచే పొగ్యము వర్ణించుచుండు వఱకు ఏ జాతి యందును, దేశమునందును విభేదములు, వివిధ ప్రవృత్తులు, బహుతత్వములు ఉండకతప్పవు. ఈభిన్నత్వము లన్నియు ఏకత్వము నంగీకరించు జాతిస్వాస్థ్యములు సంపాదిన విషయమున చేతులు ముడుచుకొని కూర్చుండుటేని క్రమక్రమముగ మానవస్వభావ సహజముగ వర్ధిలు మాంద్యమును, జడత్వమును, నిరుత్సాహ నిస్తేజములను, ఆపివేయ ఏయుగ పురుషుడు అరికట్టజాలడు.

కడపటిమాట

పల్లెలలో జడత్వమింకను నశింపలేదు. మాంద్యము హెచ్చినది. పరస్పర భేదములు, కక్షులు ప్రబలియే యున్నవి. ప్రజలు దేశధర్మము నుండి న్యూనులగునట్లు స్వార్థులను స్థానిక నాయకులు, కుట్ర లింకను సాగుచునే యున్నవి. హిందూ మహమ్మదీయ సఖ్యశకయి అల్లాడుజాతీయవాదుల మనసునను కులత్వమును నశింపజేయుటకు పూర్తిగ కృషి సలుపవలసియున్నది. కర్షకుల స్థితికంటె కార్మికుల స్థితి మఱింత శోచనీయముగ నున్నది. ప్రభుత్వముయొక్క ఆర్థిక విధానము మారనిదే చప్పిడిస్వాతంత్ర్యము లెన్ని వచ్చినను జాతిలో మేలుకొలుపు కలుగజాలదు. కాంగ్రెసుసైనికులు నగరములందలిఫలితాలతో దృప్తి జెంది కూర్చుండక ఏడు లక్షల గ్రామముల వైపునకు మరలవలసియున్నది. గ్రామశక్తి కన్నుదెంచిన ప్రళయ తాండవ మను పర్జన్యచైతన్య రహస్యమును మనము గ్రహింపవలసి యున్నది. జర్జర పర్ణకుటీరములలో అమావశనిశీథమున కుక్కిమంచములో ఎముకలగూడుగ కూర్చుండి, చలిచే గజగజ వడకుచు, ఆకటిచిచ్చు కోర్వలేక సేలపయిబడి నిద్రించు కసిగంధుల హృదయ విదారక దైన్యమునకు ముఖ్యకారణము పరాధీనతయును రహస్యమును ప్రతిపల్లెటూరిరైతునకు, కూలివానికి తెలియజేయనంత వఱకు కాంగ్రెసు తనధర్మమున వెనుకబడియున్నదని చెప్పక తప్పదు. పల్లెలలో కాంగ్రెసు మంచిదేయని చెప్పువారున్నారు. కాని, దాని నసమరించువారు చాలతక్కువ యని మనము గ్రహింపవలసియున్నది. ఏజాతియందును యుద్ధకాలమున ప్రతివ్యక్తి సైనికుడు కాకపోవచ్చును గాని యోధుని సన్మానించు వీరపూజాప్రవృత్తినిరతుడుగ నుండుట వాంఛనీయము. ఇట్టి జాతీయభావన, దేశారాధన ప్రతిజీవికి కలుగునట్లుచేయ మనము నడుములు బిగింపవలయును. కాంగ్రెసుసంఘములు ప్రాచీన కాలమందలి భిక్షుసంఘములవలె యాత్రా నళములయి గ్రామజీవితములో ఏకీభవించి స్వాతంత్ర్య సంపాదనా దీపకళికను వారి నిరుత్సాహ నిస్తేజ పరాధీన జీవనగేహములు వెలిగింప దీక్ష నందవలసియున్నది. అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గము ఎన్నడు గర్జించునో నిరీక్షింపవలసియున్నది. అంతవఱకు యుద్ధసన్నాహమునకు దరుగీత కుడి యెడమపక్షముల విస్మరించి, కాంగ్రెసు ఎన్నికలలో మనము చూపు సంకుచిత బుద్ధుల విడనాడి, మనము ఒక్కమాటతో ఒక్కబాటను నడచి సామ్రాజ్యతిత్వమునుండి స్వాతంత్ర్య మహాలక్ష్మిని సంపాదింపవలసియున్నది. విశ్వగగనము సమరనినాదములచే చిల్లులు పడుచున్నది. ఆర్తనాదములచే రోదసీకుహరము నిండియున్నది. జాతులు, జాతులు మార్కొని రక్తనదులలో యీదులాడుచున్నవి. ఇట్టి యెడ నిర్లింపరాదు. మాంద్యము తగదు. భేదము వలదు. ధైర్యము స్థైర్యము ఇనుమడింప, త్రాడు చెలగ, వజ్ర సంకల్పముతో మన జన్మహక్కును సముపార్జింప నుండుటకు నిరతులోవు నన్నాహముండుండ మనవి. విశ్వము, దేశము భిన్నాసక్తి క్లిష్ట పరిస్థితులనుండు నుట్టి తీర్మణమున మన యీ మహాధ్యక్షము త్యాగధనుడు అనుభజ్ఞుడు ఆంధ్రజాతికి గౌరవస్వరూపుడు, భీష్మునివలె 'ఇదం జాత్రం ఇదం బ్రాహ్మణ్యం' నెఱ్ఱింపగల ఆంధ్రకేసరి అధ్యక్షునుట మన కెంతయు ముదావహము; మఱియు సుభావహము. మఱొక్కతూరి యీ దేశసేవకునకు సైనికునకు ఎట్టిగౌరవ మొసంగిన సన్మాన సంఘమునకు, దేశభక్తులకు జేజేలు.

డా॥ ఏ. లక్ష్మీపతిగారు

డా॥ ఏ. లక్ష్మీపతిగారు రేపు 10-వ తేదీ రాత్రి కలకత్తా మెయిలులో బెజవాడకు,అక్కడ 11, 12 తేదీలందు జరిగే ఆంధ్రవైద్య మండలి సభలకు హాజరయ్యేందుకు వెళ్లెదరు.

నేటి ప్రత్తిధర

బొంబాయి, జనవరి 8:—

బొంబాయి ప్రత్తి మార్కెటులో నేటి మధ్యాహ్నము 2.40 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్-మే	1940	323 0 0
ఉగ్రా	డిసెం.జనవరి	1940	330 8 0
,,	మార్చి		283-0-0
బెంగాలు	డిసెం-జనవరి	1940	287-8 0
,,	మార్చి		280-0-0
బ్రోచ్	(జూలై-ఆగస్టు)		288-8-0

(అ. ప్రె.)

మద్రాసు రేడియో

(10-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ॥ (మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం॥ నుండి 9 0 గం. వరకు సంగీతపు రికార్డులు వార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం : 1-0 గం. శ్రీ కాళేశ్వరభాగవతర్ (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీ ఈమని అచ్యుత రామశాస్త్రి (వీణ) 2-0 గం. హైస్కూళ్ల బ్రాడ్కాస్టు. 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం : 4-0 గం. పిల్లల కార్యక్రమము. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్చెస్ట్రా; 5-10 గం. తెలుగు వార్తలు. 5-15గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీమతి కోలూర్ రాజమ్మ (గాత్రం) 6-0 గం. ఆంగ్లవార్తలు. 6-5 గం. కాళేశ్వరరావు భాగవతరు. 6-40 గం.(తెలుగుప్రసంగం.) 6 45 గం. వాద్యం. 7-0 గం. (అరవ ప్రసంగం) 7-5 గం. బోటీశ్వరులుగూర్చి తెలుగు ప్రసంగం 7-15 గం. సంగీతం. 7-20 గం. తెలుగువార్తలు 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీ ఈమని అచ్యుతరామశాస్త్రి (వీణ) 8-20 గం శ్రీమతి కోలూర్ రాజమ్మ (గాత్రం) 9-0 గం. ఆంగ్ల ప్రసంగం. 9-15 గం. సంగీతం. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-45 గం. నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతం. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2 (60 98 మీటర్లు) సాయం 4-0 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ ఈమని అచ్యుతరామశాస్త్రి (వీణ) 10 0 గం. రికార్డులు. 10-15 గం. శ్రీ అచ్యుతరామశాస్త్రి (వీణ) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

(11-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ॥ (మరియు 31.35 మీటర్లు) ఉదయం : 7-30 గం॥ నుండి 9-0 గం. వరకు సంగీతపు రికార్డులు వార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం : 1-0 గం. శ్రీమతులు అమృతవల్లి, సుందరవల్లి (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీ కే. టి. రుక్మిణితో సినిమానటనం గూర్చి సంప్రదింపు. 1-45 గం. శ్రీల కార్యక్రమం. 2-0 గం. మాధ్యాల నాగరకళ డా॥ రాధాపకుడ్ ముఖర్జి ప్రసంగం. 2-15 గం. రికార్డులు. 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం : 4-0 గం. బడిపిల్లల కార్యక్రమం; 4 30 గం యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్చెస్ట్రా. 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ కే. తిరువేంగడాచార్యుల్(గాత్రం)6-0 గం. ఆంగ్లవార్తలు. 6-5 గం. శ్రీమతులు అమృతవల్లి, సుందరవల్లి 6 40 గం. తెలుగు ప్రసంగం. 6-45 గం మళయాళం పాటకం. 7-0 గం. ప్రసంగం.(అరవం) 7-5 గం. రామాయణకమ్మి. 7-20 గం. తెలుగు వార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీమతి అభిరామ సుందరం (ఫిడేలు) 8-45 గం. శ్రీ కే. సుబ్బయ్యర్ (జలతరంగం) 9-0 గం. ఆంగ్ల ప్రసంగం. 9-20 గం. ఆంగ్లవార్తలు. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం : 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. శ్రీ కే. సుబ్బయ్యరు (జలతరంగం) 6-20 గం. గ్రామీణుల కార్యక్రమం. 6-40 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీమతి అభిరామసుందరి (ఫిడేలు) 9-55 గం. శ్రీమతి సి. యస్. రాజం, జి. యస్. విజయరావు(గాత్రం) 10-0 గం. శ్రీ కే. సుబ్బయ్యర్ (జలతరంగం) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

గానవిశారద శ్రీ యం. యస్. రామస్వామి అయ్యరుగారికి విందు

మదరాసు, జనవరి 8:—

దక్షిణయిండియా సంగీత సమావేశాధ్యక్షులైన గానవిశారద శ్రీ యం. యస్. రామస్వామి అయ్యరుగారిని సత్కరించుటకుగాను శ్రీమతి అభినవసరస్వతి సి. సరస్వతిబాయిగారు జనవరి 6 వ తేదీ సాయంకాలము 5 గంటలకు తిరువల్లిక్కేణిలో తన గృహమందు అల్పాహారవిందు జరిపిరి. సంగీతాభిమానులగు అనేక ప్రముఖులు ఆహ్వానింపబడియుండిరి. విందు అనంతరం శ్రీమతి సరస్వతిబాయిగారు ముఖ్య అతిథులను వారు గానవిశారద అనే బిరుదము పొందినందుకు అభినందించిరి. మోహనాంబాళ్ సోదరుల

(4-వ పేజి తరువాయి)

రాజ్యాంగ నిర్మాణమునకు ప్రజావరిషత్తే సాధకం

పరిషత్తు నేర్పరుచుటకు సాధనములు

గత అయిదేండ్ల సంగ్రామమువల్ల సంభవించిన ఆర్థిక దురవస్థల సాలె మన మింకను క్రుంగిపోవుచుండగా, మనకు యిన్నను లేకపాయెను తిరిగి మరొక యుద్ధంలోనికి మనము యీడ్చివేయబడియున్నాము. ఇప్పుడు యీసంవత్సరంలో రూపాయకు 18 పెన్నుల మారకపు రేటు నిర్బంధింపబడియున్నది. అంతియగాక పౌనుపడుచున్న, అమెరికను డాలరుకున్న మారకపురేటు బాగా స్థిరీకరింపబడియున్నది. ఇటీవల యీడాలరుకు జపానువారి ఎన్నవాణెలుగుతో స్థిరమైన మారకపురేటు నిర్ణయింపబడెను. ఈవిధంగా మారకపురేటు బంగారుబొత్తు చేయబడుటయే గాక, మనదేశములోని ద్రవ్య చలామణి 33 కోట్ల రూపాయల పరిమితివరకు వృద్ధి చేయబడినన్నది. వెనుకటి అయిదేండ్ల సంగ్రామ కాలములో రూపాయల నోట్లు ముద్రింపబడెనని, అప్పుడు ప్రజల కది యెక్కువగా ఉపయోగపడినవనియు, అందువలన యీసంగ్రాము కాలమందుమూడు రూపాయనోట్లను చిన్న మొత్తముల నోట్లను తిరిగి ముద్రించెదమనియు చెప్పుచున్నారు. కాని అప్పటికి యిప్పటికి పోలికలేదు. వెనుకటి సంగ్రామకాలమందు రూపాయకొక స్థిరమయి సువర్ణప్రమాణము ఉండెను. అందువల్ల ప్రజలకుగూడ వారినోట్లయందు పూర్తిగా నమ్మకముండేది. ఇప్పుడు కొలది సంవత్సరముల నుండియు సువర్ణప్రమాణము రద్దుచేయబడియున్నది. ఇప్పుడు యీకరెన్సీనోట్లను సర్కారు బ్యాంకులలో ఇచ్చి బంగారమును వానికిబదులుగా యిమ్మంటే యివ్వలసినబాధ్యత వారికిలేదు. యివ్వరు. నెడి పరిపడిపోయినతోడనే మన వండిరూపాయలోఉన్న వండిమొక్కయొక్క విలువ కూడ తగ్గిపోవును.

కరెన్సీ - మారకము

యుద్ధంకొరకు సరకులవెలలు హెచ్చును. సరకులవెలలు హెచ్చినప్పుడు కాయకష్టంచేసి జీవించే కూలిజనులున్ను, వెలజీతములచెల్లింపులకు జీతగాండ్లును తమకు కావలసిన సరకులను వెనుకటికంటె హెచ్చువెలలకు కొనుక్కోవలసిన వారగుదురు. పరులు హెచ్చువలన ఫ్యాక్టరీదారులకు లాభాలు హెచ్చుగా లభించును. అందువల్ల ఇంగ్లాండులోని ఫ్యాక్టరీలలోని పనివాండ్లకు జీతములను హెచ్చించిరి. కాని సివిలుసర్వీసు ఉద్యోగులకుమాత్రం జీతములు హెచ్చుచేయని యెడల యీ ఉద్యోగస్థులు చిక్కులపాలగుదురు. అందువల్ల ఇంగ్లాండులోని సివిలుడిపార్టుమెంటుల అధికారులు ఇంగ్లాండు ప్రభుత్వపు ఖజానాశాఖామంత్రియగు సర్ జాన్ సైమనుగారివద్దకు ఒక రాయబారవర్గముగా ఏర్పడి వెళ్లి విన్నవించుకొనిరి. సివిలుసర్వీసు ఉద్యోగులజీతములను మార్పుచేయుటకు ఇంగ్లాండుగవర్నమెంటువారు సంకల్పించియున్నారనియు, కాని జీవితావసరములను వస్తువులవెలలు హెచ్చుట చేత దేశమునలుకూడా హెచ్చించేయెడల, దేశములో కరెన్సీనోట్లను ఎక్కువగా ముద్రించి ద్రవ్యచలామణిని హెచ్చించవలసివచ్చునని యు, ఖజానాలో తగినంతబంగారం లేకుండా నోట్లనుముద్రించి ద్రవ్యోల్బణంచేయుట ప్రమాదకరము గనుక అట్టిప్రమాదకార్యమును గవర్నమెంటు చేయవలసివచ్చునని యు సర్ జాన్ సైమనుగారు వారికి సమాధానపరిచిరి.

అటువంటిప్రమాదం దేశంలో సంభవింపకుండునిమిత్తమే గవర్నమెంటువారు ధరలు మితిమీరి హెచ్చకుండా కంట్రోలు చేయుచుందురు. అందువల్ల సర్ జాన్ సైమనుగారు చెప్పినదేమన సంకరు ఖజానాకు ప్రమాదకరమైన ద్రవ్యోల్బణము చేయుటకంటె, వస్తువులవెలలు హెచ్చకుండాచేయుటకే గవర్నమెంటువారు శక్తివంచనలేకుండా ప్రయత్నించెదరని చెప్పిరి.

ఇంగ్లాండులో ఇప్పుడే వెంటనే ద్రవ్యోల్బణమును ద్రవ్యవిస్తరణమును చేయుటకు వీలు లేదని ఇంగ్లాండులోని ఖజానామంత్రి నొక్కి వక్కాణించి యుండగా, ఇండియా ప్రభుత్వమువారుమాత్రము 33 కోట్ల రూపాయల పరిమితివరకు ద్రవ్యచలామణిని హెచ్చించెదమని కొలది దినములక్రిందటనే తమ సంకల్పమును వెల్లడించిరి. ఇంగ్లాండులోని ప్రజల క్షేమలాభములను కాపాడుటకై జవాబుదారీ వహించిన సర్ జాన్ సైమనుగారు ఆరీతిగా ప్రవర్తించుచున్నారు. కాని, బేజవాబుదారీగా ప్రవర్తించుచున్న ఇండియా గవర్నమెంటువారు ప్రజలనుగాని ప్రజాప్రతినిధులనుగాని సంప్రతించకుండా నిర్విచారంగా 33కోట్ల రూపాయలుపరిమితి వరకు చలామణి హెచ్చించెదమని ఒక్కకలముపోటుతో ఆజ్ఞలు వేసినారు. స్వసామ్రాజ్య లాభకాంక్షను విజృంభించి ప్రవర్తించడం ఇదియేనా? ఈ ప్రశ్నకు జెట్లాండు ప్రభువు జవాబు చెప్పవలసియున్నాడు. ద్రవ్యచలామణి విస్తరణము అనేది ఆక్కడ సర్ జాన్ సైమనుగారికి చాలా ప్రమాదకరమైన విషయమువలె కన్పించుచుండగా, ఇక్కడ మనవైస్రాయి, లిన్‌లిత్గో ప్రభువుగారికి వినోద కాలక్షేపంగా ఉన్నది. 1930-31 సం॥ లో ప్రపంచమంతటను ద్రవ్యమానములు నానాభీభత్సమైనవి. యీదేశంలోకూడా ద్రవ్యమానం భీభత్సమైనది. ఆ భీభత్సావస్థనుండి యీదేశమింకను తిరిగి సరిగా కోలుకొనియుండని పరిస్థితులలో, యీ యుద్ధకాలంలో యీదేశమునందు మరల ద్రవ్యోల్బణం, ద్రవ్యసంకోచనం అనేటువంటి కృత్రిమద్రవ్య తంత్రోపాయములను గవర్నమెంటువారు ప్రయోగింప జూచుట మహాపరాధమైయున్నది.

ప్రస్తుతం ప్రారంభమైన యుద్ధము ముగిసినదిమ్మట, ధరలు తిరిగి పడిపోవును. కనుక, ఇప్పుడు ఇండియా గవర్నమెంటువారు అమలుపరచెడి ద్రవ్యోల్బణ పద్ధతి వల్లను, ద్రవ్యసంకోచన పద్ధతివలను ఉత్తరోత్తర ఎటువంటి మహాసర్థములు యీదేశమునకు నూడునో ఇప్పుడెవరును జోస్యము చెప్పజాలరు. ఇండియా దేశపు ద్రవ్యచలామణిని ద్రవ్యమారకపురేట్లను కంట్రోలుచేసిరి. అధికారమును బ్రిటిషువారు తమ చేతులలో యుంచుకొన్నారు. తమ చేతులలో నుండి యీ అధికారమును వదలుకొని భారత దేశానికి విమోచన ప్రసాదించుటకు వారు మనకు తొడ్పడరు. భారతదేశములోని ప్రజల క్షేమంతంటా తాము సంరక్షులమని తమ ఆర్థిక బలమును తాము వృద్ధిచేసికొనినాసే తప్ప, అట్టి విమోచనము భారతదేశానికి కలుగదు. దేశములోని ధనవంతులు తమ ద్రవ్యమును విరివిగా పెట్టుబడి పెట్టి ఈ దేశములోని ముడిసరకులను యీ దేశములోని ఫ్యాక్టరీలలోనే వినియోగించి కావలసిన వస్తువులను తయారు చేయవలెను భారతదేశపు ముడిసరకులను విదేశాలకు రవాణా జేసి విదేశాలకు అమ్ముకొని, అచటి ఫ్యాక్టరీలలో తయారయిన సరకులను మనము దిగుమతిచేసికోవలసిన దుర్గతి మనకు తొలగిపోవలెను.

ఈ యుద్ధసమయంలో ఫ్యాక్టరీదారులును, వర్తకులును లేకుండ సాధ్యమైన లాభములను పొందుటకు హక్కుదారులై యున్నారని సర్ యం. మోక్షగారు అప్పుడే హెచ్చరించి సాంచిరి. కార్మికవేతనముల గూర్చిన చట్టనియమము ప్రతిబంధకముగా నున్నదని మొరపెట్టుచున్నారు. కాని ఫ్యాక్టరీవారలకు లభించే లాభములలో ఏదో కొద్దిపంతులాభమును ఫ్యాక్టరీలోని పనివాండుకూడా పొందవచ్చునని ఆయన చెప్పుచుచేయున్నాడు. మనమిప్పుడు చెంటనే ఆలోచించవలసిన విషయము ఏమనగా? ఈ ద్రవ్యమారకం, ద్రవ్యచలామణి దురవస్థనుండి తప్పించుకొనుట ఎట్లు?

రూపాయకు 18 పెన్నీలు సమానమనెడి హెచ్చుమారకపురేటువల్ల రైతుకు చాలానష్టము కలుగుచున్నదని సర్ పురుషోత్తమదాసు, రహీంతుల్లాగారు, వారు ఏర్పాటుచేయుండిన కరెన్సీలీగు అనుసంధానద్వారా 1927-28 సం॥లో స్పష్టంగా విశదపరచియుండిరి. తిరిగి ఆ విషయమునే మరొకమారు ఆయనప్రస్తావించిరి. పౌనుపడాలరుకు ముడిపెట్టి మారకపురేటును నిర్ధారించుటవల్లకూడా ఇండియాలోని రైతుకు ఏరీతిగా నష్టము కలుగుచున్నదో విశదీకరించిరి. ఈమారకపురేట్లు కంట్రోలు అధికారమును బ్రిటిషువారిచేతులలోనే యుంచి, మనదేశానికి హెచ్చుమారకపురేటు వర్తింప చేసినారని మొరపెట్టినందువల్ల ప్రయోజనం లేదు.

వారిచేతుల్లోనుండి ఆ కంట్రోలు అధికారం తొలగిపోవలెను. యుద్ధానంతరం మనదేశంలో స్వపరిపాలనాధికారం ఏర్పడేవరకుగాని, ఏర్పడునని బ్రిటిషువారు అంటనే వాగ్దానంచేసినవరకుగాని మనము ఎదురుచూచుచు ఉండవలసిన అవసరము లేకుండాపోయే, మనదేశపు ప్రజల కరెన్సీ నోట్లతోగాని, ద్రవ్యనాణెములతోగాని పనిలేకుండా మన నిత్యకృత్యాలు జరుగుటకు వస్తువులను కొనుక్కొనుటకుగాని అమ్ముకొనుటకుగాని ఒకరి సరకులను ఇంకొకరు మార్చుకొనుచుండు పద్ధతిని, అనగా వినిమయపద్ధతిని అవలంబించవలెను. ఈ విషయంలో జర్మనీ అనుసరించిన మార్గమునే మనకు [illegible]

1930-31 సం॥లో ఇంగ్లాండుకంటె జర్మనీ ఎక్కువ ఆర్థికదురవస్థ కలుగవించెను. జర్మనీప్రభుత్వపు ఎగుమతులున్ను జర్మనీలోని యితరవ్యాపారములన్ను దివాలాస్థితిలోనికి వచ్చినవి. జర్మనీప్రభుత్వపు కాగితములకు నోట్లకు మార్కుటులకు విలువలేకుండా పాయెను. ఇయ్యబుద్ధులను అమెరికాకు పంపించు నిమిత్తమై జర్మనీదేశపుక్క పండుబంగారములు అమెరికాకు సమర్పింపబడెను. జర్మనీప్రభుత్వపు ఖజానా ఖాళీ అయిపోయినది. అటువంటి అధోగతిలోకి నుండి జర్మనీ తిరిగి తలయెత్తగలదని ఎవరును తలంపలేదు. కాని, 10 సంవత్సరముల కాలంలోనే జర్మనీ తిరిగి సంపన్నస్థితిలోనికి వచ్చి యావత్తు ప్రపంచాన్ని ఢిక్కరింపగల్గినది. జర్మనీలోని బంగారం అంతా హరించి పోయినను పోవుగాక. జర్మను ద్రవ్యమునకు విలువలేకుండా పోవుగాక. జర్మను ప్రజల బుద్ధిసామర్థ్యమున్ను సరిపోని తనమున్ను జర్మనీకి నిజమైన కొంపుబంగారముగా అక్కరకు వచ్చినది. వారి సామర్థ్యమై పుణ్యమును ఇతరులు అరిపడగిన సొత్తుకాదు. అందువల్ల జర్మనీదేశములోని యంత్రాగార పరిశ్రమలు నాశనం కాకుండా నర్దిల్లినవి. జర్మనీలోని ఫ్యాక్టరులన్నియును అపారంగా లాభకర వస్తుసామగ్రులను తయారుచేయ గల్గినవి. జర్మనీ తాను తయారుచేసిన ఫ్యాక్టరీ సరకులను యితరదేశాలకు పంపియిచేసి అందుకు బదులుగా యితరదేశాలనుండి తనకు కావలసిన సరకులను దిగుమతి చేసికొనుట ప్రారంభించినది. సరకులకు బదులుగా మరొకసరకును పరటాగా తీసికొనుచు 10 సంవత్సరముల నుండియు విదేశాలతో పరటావ్యాపారమును జరుపుచునే యున్నది. ఈ పరటా వ్యాపారపద్ధతి చాలా లాభకరంగా జయప్రదంగా జరుగుచుండుట జూచి గ్రామ్సు ఇంగ్లాండులను పరటా పరటాగా జర్మను సరకులను తీసికొని పోవు నావల నన్నింటిని పట్టుకొని నాశనం చేసెదమని శపథం చేసెను. జర్మనీ అవలంబించిన యీ పరటా వ్యాపార పద్ధతి చాలా లాభకరమైన పద్ధతియని గ్రహించి అమెరికాతో ఇంగ్లాండుకూడా యీ పద్ధతిగానే వ్యాపారం చేయుటకు ఉపక్రమించి అట్టివర్తకపు ఒప్పందమును ఇంగ్లాండున్ను అమెరికాయున్ను ఇటీవల వ్రాసికొనెను.

ఈఒడంబడిక రాకపోవు మార్చిసెలలో అంత్యము కావలసియుండుటవలన జూనుసెలవరకు విస్తరింపజేస్తుగా దానివాయిదా గడువుపొడిగించుకోబడునని 16-12-39 తేదీని లండనునుండి వచ్చినవార్తవల్ల తెలియుచున్నది. ఆవార్తలోనే యీక్రింది విషయముకూడా కలదు. ఈఒడంబడికవల్ల అమెరికాలోని న్యూయార్కు నగరంలో రబ్బరుమారు ఎగుమతివ్యాపారంకూడా జరుగుటకు అవకాశం ఏర్పడుచున్నది.

అక్టోబరుమాసంలో 4200 టన్నుల రబ్బరు అమెరికానుండి మారు ఎగుమతి చేయబడెను. తత్పూర్వపు గత 9 మాసముల వెరకికి క్రాంచెంతక్కువగానున్నది.

1929 సం॥ నుండియు అమెరికా సం॥రాల యొక్కమారు ఎగుమతి వ్యాపారం క్షీణించుచుండెను. గత సంవత్సరం అమెరికాయొక్క మారు ఎగుమతిపరకు 6,652 టన్నులుమాత్రమే. మన మారు ఎగుమతి పరకు 36.120 టన్నులవరకు ఉండెను. కాని 1939 సం॥లో అమెరికావారి మారుఎగుమతి సరకు 36,500 టన్నుల వరకు హెచ్చి మిన్ను ముట్టెను.

జర్మనీ సాగించుచుండిన పరటా వ్యాపారమును నిరోధించవలె నని బ్రిటిషువారు ఒకవైపున ప్రయత్నిస్తూ, ఆ పరటావ్యాపార పద్ధతిని బ్రిటిషువారే అవలంబించుచున్నారు.

కరెన్సీ నోట్లున్ను నాణెములున్ను అందరూ ఆమోదించి గౌరవించడంవల్ల విలువ ఏర్పడిన లోకలాంఛనంగా ఏర్పడిన చిహ్నా ముద్రికలు.

ఒకానొకకాలమందు ఇంగ్లాండులో కొయ్యముక్కలు నాణెములుగా చలామణి యగుచుండెను. ఆకాలమందు లోహ నాణెములను ముద్రించెడి యంత్రములు గాని, కాగితపు నోట్లను ముద్రించెడి అచ్చు యంత్రములుగాని లేవు. నేడు యీ ప్రస్తుత సంగ్రామకాలమందు, మన కరెన్సీ నోట్లకు సర్కారువారిచే నిర్ధారణ చేయబడిన సువర్ణప్రమాణమైనే విలువ లేదు. మన వండిరూపాయలో ఉన్న వండిభాగము కొలదిమాత్రమే ఉన్నది. కనుక వండిరూపాయిలో ఉన్న వండి యొక్క కిమ్మత్తు బజారులో వండిధర యెట్లా ఉంటే ఆప్రకారంగా మారుచుండును. కనుక మన కరెన్సీనోట్లకు బదులుగా మనకు బంగారం లభించగలదనిగాని, మన వండిరూపాయిలో రుపిమెత్తు వండి పూర్తిగా ఉన్నదనిగాని భ్రమించుటకష్టం. కనుక మనకు యీ వండిరూపాయలుగాని, యీ కరెన్సీనోట్లుగాని సమృద్ధిగా ఉండటంవల్ల మన దేశం ఆయిశ్వర్యవంతంగా ఉన్నదని తలంపరాదు. అవి కేవలం మనకు వ్యవహార లాంఛనములైన ముద్రికలే గాని మన ఎగుమతి సరకులకు సరియైన సొత్తుగాని సంపదగాని మన దేశంలో మనకు లభించుచున్న దని తలంపరాదు. మన సరకులకు తగిన సొత్తు మనకు తిరిగి యితరదేశాలనుండి లభించవలెనంటే, మన సరకులకు పరటాగా యితరసరకులు మనకు రావలెను. ప్రస్తుతం అమలులో నున్న న్యాయశాస్త్రముప్రకారముగా హుండీ, చరాస్తినిగాని, స్థిరాస్తినిగాని ట్రాన్సుఫరు చేయుటకు సదరుసొత్తును అమ్మి నగదునైనను యివ్వవచ్చును. లేదా ఒక సొత్తునకు బదులుగా మరొక సొత్తును బదిలీ చేయవచ్చును.

బదిలీచేయుటయే పరటా యనబడును. లేదా వినిమయమనబడును. మారు మూల గ్రామములలో ఇప్పటికిని యిట్టి వినిమయపద్ధతి నిర్వివిధిగా అమలులో నున్నది. ఈ వినిమయపద్ధతి సత్యాగ్రహము కంటెను బలమైన అస్త్రము. ఈ వినిమయపద్ధతిని ప్రచారములోనికి తెచ్చుటయే మనదేశ పునర్నిర్మాణ కార్యక్రమములో ఒక ముఖ్యకర్తవ్యమై యున్నది. గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమములో యీ వినిమయ పద్ధతిని విధిగా అమలుపరచినయెడల, మన దేశ స్వాతంత్ర్యమును మనము యీవరకే సాధింపగల్గెడివారము.

ఖద్దరు సంస్థానం అండ్ బార్టరు కంపెనీ

ఈ రెండు సంస్థలును బెజవాడ నివాసియగు శ్రీయుత యు. వి. కృష్ణయ్యగారిచే స్థాపింపబడెను. వినిమయ వ్యాపారపద్ధతిని వారు ఖద్దరుత్పత్తికి చుడిపెట్టిరి. ఈ వినిమయపద్ధతి మీదనే వారేర్పరచిన ఆశ్రమంలోని గ్రామవాసులందరును స్వయంసమర్థులై పరాశ్రయం లేకుండా జీవింపగల్గుచున్నారు. ఇటీవల యీ ఖద్దరు సంస్థానం అండ్ బార్టరు కంపెనీయొక్క ప్రధాన కార్యాలయం మద్రాసులో మహమ్మదీయ జనసమర్థనము గల యొక ప్రాంతమునకు (ప్రాంత స్వరాజ్య ఆఫీసు భవనమునకు) మార్చబడెను. ఖద్దరు వస్త్రములను తయారుచేయుట వల్లను, ఇతర గృహపరిశ్రమల వల్లను యీ సంస్థ స్వయంభరితముగా వర్ధిల్ల గల్గుచున్నవి.

ఈ అపర్వ గత 15 సం॥ నుండియూ చాలా ప్రశంసనీయముగా పనిచేసెను. ఈ సంస్థను నేను కనిపెట్టి చూచుచు, యు. వి. కృష్ణయ్యగారికి సలహాలను యిచ్చుచుంటిని. నేను మంత్రి పదవిలో నున్నపుడు వారి సంస్థయొక్క కార్యాలయమును మద్రాసుకు మార్చవలసినదని సలహా శ్రీయిచ్చితిని. దానికొక్కవ ప్రచారవ్యాప్తిని గ్రామములలో కలుగజేయదలంచితిని.

ఏ గ్రామంలో పడికిన నూలును ఆగ్రామంలోని మగ్గములమీదనే నేయించుటవల్లను, గ్రామస్థులు పడికి తెచ్చిన నూలుకు, నేసియిచ్చినబట్టకు ఒకవినిమయ వ్యాపారపద్ధతిని ఏర్పాటుచేయుటవల్లను, స్వల్పమైన పెట్టుబడితో ఆగ్రామంలోని ఆపరిశ్రమ స్వయంపోషితము స్వయంభరితముగా వర్ధిల్లగలదు. ఆవస్త్రము సరకునకు ఇరవరసరకుంకు వినిమయపద్ధతిగా పరిణమింపుచేట్లను క్రమంగా నిర్ధారణచేయుటవల్లను గ్రామజీవితము స్వయంసమర్థముగా నుండగలదు. ప్రతిజిల్లాలోని అధమపక్షము కొన్ని గ్రామములలోనైనను యీపద్ధతి తిరిగి కొత్త రాష్ట్రీయ ప్రభుత్వ మంత్రివర్గము ఏర్పడేనాటికి ఏర్పాటుచేసినయెడల అట్టిస్వయం సమర్థమైన గ్రామపునర్నిర్మాణముకొరకై ఒక్కొక్క గ్రామమునకు ఎంత పెట్టుబడి కావలెనో నిర్ధారణగా అంచనావేయబడినయెడల, జిల్లాలోని గ్రామములు నన్నింటిని యీ గీతిగా సంస్కరించి పునర్నిర్మాణము చేయుటకు ఎంత ద్రవ్యం కావలెనో రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీలు లెక్కకట్టగల్గియుండును. ఆలెక్కవివరము ప్రజలందరికికూడా వెల్లడికాగలవు. అట్టి మొత్తమును గ్రామోద్ధరణకై మంజూరుచేయగల మంత్రులనే ఎన్నుకొనుటకు ప్రజలు సిద్ధము కాగలరు. ఈ విధముగా సరియైన అంచనా మదింపులను సరాస్త్రీయంగా అనుభవసిద్ధంగా కొద్దిలో లెక్కకట్టి, ఆ మొత్తమును తమకు మంజూరుచేయవలసిందని ప్రజాప్రతినిధులు మంత్రులను అడిగేయెడల అందుకు వీలులేదని మంత్రులు నిరాకరించుటకు ఎంతమాత్రమును సాధ్యము కానేరదు. అట్టి గ్రామసంస్కరణ జరిగేయెడల, రాష్ట్రీమంత్రియును స్వయంసమర్థమై నిజమైన స్వపరిపాలనాసామర్థ్యము కలదై యుండును.

ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసుకమిటీవారును, ఆంధ్రదేశములోని ప్రజలును కలిసి తెగినన్ని గ్రామములు పైజెప్పినరీతిగా రాష్ట్రీయప్రభుత్వ సాయముతోగాని సాయము లేకుండాగాని కట్టుదిట్టముచేసి పునర్నిర్మాణముచేసినయెడల, భారతదేశపు యొక్క నిజమైన స్వాతంత్ర్యము స్థిరముగా స్థాపించినట్లే యగును.

ప్రస్తుత సమరానంతరమైనను ఢిల్లీప్రభుత్వమునందు ఖజానాధికారము మనకు లభించునని యాశలు, ప్రభుత్వంలో మంత్రులుగా నుండుటకై ఎన్నుకోబడినవారు ఆ మంత్రిపదవులకు, మేము రాజీనామాయిచ్చినట్లుగానే, ఏకక్షణంలోనైనను రాజీనామా నీయగలరు. ఒకవేళ కేంద్రప్రభుత్వములో ప్రజాప్రతినిధులను మంత్రులకు ఖజానావ్యవహారాధికారము ఒప్పజెప్పబడినప్పటికిని, గ్రామాలలో నుండెడి కోట్లకొలది జనబాహుళ్యము కట్టుదిట్టమైన క్రమశిక్షణలో రక్షింపబడునట్లు ఆయుధధారులు యీజనసామాన్యము లగిన అంగబలముగా నుండజాలదు. కట్టుదిట్టమైన అంగబలము లేని మంత్రులు ప్రస్తుతకాలమునే ఎప్పటికప్పుడు ప్రమాదకరముగానే యుండగలదు.

పైజెప్పిన రీతిగా గ్రామపునర్నిర్మాణముచేసి జనసామాన్యమును కట్టుదిట్టము చేయుట అవసరమైయున్నది. మనకు కావలసిన రాజ్యాంగమును నిర్ణయముచేయు నిమిత్తమై సమావేశపరచవలసినదిగా మనము కోరుచున్న ప్రజాప్రతినిధి పరిషత్తు సమావేశపరచుటకొరకై అట్టి జనసామాన్య శిక్షణము అవసరమైయున్నది. ఇట్టి క్రమశిక్షణము మనము సాగింపవలసిన అహింసాత్మకమైన పోరాటమునకు అవసరమైయున్నది. మనము శాంతియులేమైన పోరాటమును సాగించినపుడు మనలో అనేకులు కెయిల్లకు పోవలసియుందురు. లేదా స్వాతంత్ర్యమునకై త్యాగముచేయవలసియుందును. అట్టిసందర్భములో, వారిని ఆశ్రయించుకొన్నవారు స్వతంత్రంగా జీవింపగల్గుటకు యిట్టి స్వయం సమర్థమైన గ్రామపునర్నిర్మాణము అవసరమైయున్నది. సమరసమయములోనే గాక, శాంతిసమయములో కూడా, స్థిరమైన శాంతి సైన్యము సుశిక్షితమై దేశములో సదాసిద్ధముగా నుండవలెను. అటువంటిశాంతి సైన్యము మన ప్రజాప్రతినిధి ప్రభుత్వములకు అండగా నుండవలెను. కనుక అట్టి శాంతిసైన్యము లేయారుగుటకు కూడా యీ క్రమశిక్షణము జనసామాన్యముకు కావలెను. కనుక, యిట్టి శిక్షణాపద్ధతియందు మనకు పరిపూర్ణమైన దృఢవిశ్వాసము ఏర్పడవలెను. అందుకు తగినట్లుగా మనలను సడిపించగలవారు కావలెను. కాంగ్రెసు కమిటీలున్ను, ప్రజలున్ను యీ విషయములో గట్టిగా పూనుకొని స్థిరసంకల్పంతో పనిచేసెదరని నేను నమ్మియున్నాను.

గత పెక్కు సంవత్సరములనుండియు సంస్థాగత కార్యక్రమాభ్యర్థతమగుచున్న గాంధీజీ నొక్కి వక్కాణించుచుండినందున అందుకు ప్రజలు సుముఖులగుటకు తగిన రీతిగా ప్రజాహృదయము కొంతవరకు పరిపక్వమగుచుచేయున్నది.

ప్రస్తుతము వెంటనే జరుగవలసిన పనులెవ్వియనగా (1) కాంగ్రెసు సభ్యులను ఎక్కువగా చేర్పించవలెను.

(2) గ్రామవారీగా వాలంటీరులను ఏర్పాటు చేయవలెను.

(3) నిర్మాణ కార్యక్రమము (ఎ) కావలసిన నిర్ణీత వివరములను తెలియజేయగల గ్రామవారీ రిజిస్టరు లుండవలెను.

(బి) హిందూముహమ్మదీయ సభ్యుల

(సి) స్వయం సమర్థమైన పరస్పర వ్యాపారపద్ధతి ననుసరించి ఇద్దరును ఇతర వస్తువులు ఉత్పత్తిచేయుట, వానిని రవాణాచేయుట అన్నట.

(డి) అస్పృశ్యతా నిర్మూలనము.

(ఇ) వినిమయ పద్ధతితో గృహపరిశ్రమలను నెలకొల్పుట.

ముస్లిములీగు — వారి మరతులు:

1935-వ సం॥ భారత ప్రభుత్వ చట్టంలో నిర్వచింపబడిన రాష్ట్రీయ స్వపరిపాలనను అంగీకరించటంచేతను, 1937-వ సంవత్సరపు కన్వెన్షనుబట్టిన్నీ, ఈ రాష్ట్రంలో ఏయేసంఘానికి ఎన్నిసి స్థానము లుండవలెనో ముస్లింగుర్తుతో సహా, అన్ని పక్షములవారును ఆమోదించి యుండటంచేతనున్నూ, మంత్రివర్గంలో తమకెక్కువ ప్రాతినిధ్యం ఉండవలె నని ఇప్పుడు మరల ఆ విషయం ప్రస్తావనకి ముస్లిం లీగువారికిగాని, మరెవ్వరికి గాని అధికారం లేనేలేదు. 215 మంది సభ్యులు గల అసెంబ్లీ సభలో మహమ్మదీయులకు 29 స్థానములు ప్రత్యేకింపబడినవి. అనగా ఏవిధంగాగాని సమర్థింపజాలిన కారణాలు లేకుండినప్పటికిని న్యాయరీతి వారికి చెందవలసినవాటికంటే నూటికి 50 వంతులు ఎక్కువస్థానాలు ముస్లిం సంఘానికి ఇవ్వబడినవి. అలాంటప్పుడు మంత్రివర్గంలో మాకింకా ఎక్కువ ప్రాతినిధ్యం వుండవలె ననీ, కాంగ్రెసుపార్టీ, ముస్లింలీగులు చేరిన సంయుక్త మంత్రివర్గాలు ఏర్పడవలె ననీ మహమ్మదీయులు కోరటంలో ఏమాత్రమైనా సబబు వున్నదా? ఈ రాజధానిలో వుండే వివిధసంఘములయొక్క జనాభా లెక్కలను మరి మొకతూరి పరిశీలించినే ఈసమస్య మన కింకను బాగా విశదమవుతుంది.

జనాభా మొత్తం:

1931-వ సంవత్సరపు జనాభా లెక్కల ననుసరించి ఈరాష్ట్రం మొత్తం జనసంఖ్య	...	...	4,67,40,107.
పురుషుల సంఖ్య	...	...	2,30,82,500.
స్త్రీల సంఖ్య	...	...	2,36,57,107

వివిధసంఘముల జనసంఖ్య!

రాష్ట్రం మొత్తంమీద హిందువుల సంఖ్య 4,12,77,370. అనగా మొత్తం జనాభాలో హిందువులు నూటికి 88.31 వంతు లున్నారు. మహమ్మదీయులు 32,90,294. అనగా మొత్తం జనసంఖ్యలో నూటికి 7.07 వంతు లున్నారు. క్రైస్తవులు — 17,74,276. అనగా మొత్తం జనసంఖ్యలో నూటికి 3.80 వంతు లున్నారు కాబట్టి ఈ రాష్ట్రంలో వుండే వివిధసంఘముల జనసంఖ్యను బట్టిన్నీ, మహమ్మదీయులకు ఇప్పటికి లభ్యమైన స్థానములనుబట్టిన్నీ ఇంకను ఎక్కువ ప్రాతినిధ్యం కావలెనని ముస్లింలీగువారు కోరేకోర్కె లెంతవరకు సహేతుకమో తెలియగలదు. ఇంతకుపూర్వ ముండిన శాసనసభలో మొత్తం సభ్యులు వుండేవారు. మహమ్మదీయులు 8 మంది మాత్రమే. 1935 సం॥ భారతప్రభుత్వచట్టము ననుసరించి ఏర్పడిన ప్రస్తుతసభలో మొత్తం సభ్యులు 215 మందిలో 29 మంది మహమ్మదీయ సభ్యు లున్నారు.

33,05,937 మంది జనాభాకుగాను అసెంబ్లీలో 29 స్థానములున్నూ మంత్రివర్గంలో ఒకస్థానమున్ను వీరి కివ్వబడినది. అనగా రమారమి లక్షమంది ప్రజల కొక్కటిచొప్పున శాసనసభ్యత్వము, 33 లక్షల కొక్కటివంతున మంత్రిపదవి లభ్యమైనట్టు. హరిజనులలో సహా హిందువులందరికి చేరి అసెంబ్లీ మొత్తంలో స్థానము లున్నవి. మంత్రివర్గంలో ఎనిమిదిస్థానాలునుమాత్రమే వున్నవి. హిందువుల మొత్తం సంఖ్య 4 కోట్లపైచిలుకు గదా. ఆదామాషాపానుబట్టి ఒక ముస్లిం మంత్రి వుంటే హిందువులు 12 మంది మంత్రు లుండవలెను. 29 మంది ముస్లిం సభ్యులుంటే హిందువులు 360 మంది వుండవలెను. అసెంబ్లీలో అన్నిసంఘముల వారికి, వారివారి జనసంఖ్యనుబట్టి దామాషాను క్రమమైన ప్రాతినిధ్యం ఏర్పరచవలెనంటే అసెంబ్లీలో మొత్తం 400 స్థానము లుండవలెను. ముస్లిములకు నూటికి 30 వంతులు వారికి చెందవలసినదానికంటె ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వటం చేత హిందువులు అంతవరకు తమ హక్కులను పోగొట్టుకున్నారు. ఈ విధంగా, ఈ రాష్ట్రంలో హిందువులు తమ ముస్లింసోదరులను సంతృప్తిపరచటానికై, మనఃపూర్తిగ, తమశక్తివంచన లేకుండగ, అన్నివిధాలా త్యాగంచేసినా కూడా, ముస్లింలీగువారు తమకొరతలు గోరంతలు, కొండంతలుగ చేయటం అన్నగా కాకుండా వుస్నది. మంత్రివర్గంలో తమ కెక్కువస్థానము లుండవలెనని ముస్లింలీగు కోరటం ఎంతవరకు సమంజసం? ముస్లింలీగుసభ్యులతో సహా, మొత్తం మహమ్మదీయజనసంఘాని కంతటికీ వారికి రాదగిన ప్రాతినిధ్యంకంటె ఎక్కువగానే యివ్వబడ్డప్పుడు, అట్టి ప్రాతినిధ్యం అమలు జరుపుకుంటూ, దానివల్ల కలిగే ఫలితాలను అనుభవిస్తూ కూడా, ఇంకా ఎక్కువకోర్కెలు కోరటం మాన్పే లొంగినకొద్దీ ఇంకా పెదిరించి కొట్టుకు తిందాం అనేవైఖరి కన్పిస్తుంటేగాని, లేకపోతే ఇప్పుడీసమస్యలు లేవదీయటంలో అర్థమేమైనా వున్నదా? కాబట్టి, ముస్లింలీగువారు తమ కోర్కెలయొక్క అహేతుకత్వము, అసంభావ్యము గ్రహించి, ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకైనా తమ ఆడిపోణాలను ఉపసంహరించుకోవలెను.

నూటికి 7.07 వంతులు జనసంఖ్య కలిగివున్న ఈరాష్ట్రంలో మహమ్మదీయులకు మంత్రివర్గంలోను, ఉద్యోగాలలోను ఇంకా ఎక్కువ స్థానాలు రావలెనంటే సంయుక్త నియోజకవర్గములను (Joint electrates) అంగీకరించటం తప్ప మరొక మార్గం లేదు. సంయుక్తనియోజకవర్గములవల్ల రెండు సంఘములు ఏకమైపోగలవు.

గత నూరు సంవత్సరముల లోపలను, మహమ్మదీయులు స్వతంత్రులుగను, ప్రజలపై పుణ్యముచేతను, అస్త్రశస్త్రవల్లను, మంచితనంవల్లను ప్రభుత్వంలో చక్కని ఉద్యోగములు మొదలుకొని, అస్పృశ్యులతో పదవులను కూడ వహిస్తూ వచ్చారు. చివ

ఆంధ్రరాష్ట్ర సమస్య

ప్రజల కర్తవ్యము

ఉద్యోగస్థుల నెన్నుకొనే విషయంలోనూ, అర్హులను, సమర్థులను త్రోసివేయవలసిన్నగత పట్టింది. సంయుక్త నియోజకవర్గంచేతగాని, ప్రత్యేక నియోజకవర్గం చేతగాని ఎన్నుకొనబడిన వ్యక్తి, ఎప్పుడూ తన స్వసంఘీయులకే ఉపకారం చేయాలి, ఇతరులకు అపకారం చేయాలనే బుద్ధితో ప్రవర్తిస్తే, ఎలాంటి సౌజన్యత గల పదవిలోనుంచి ఎవరినా సరే, అట్టివారిని వెంటనే బహిష్కరణ చేయవలసివుంటుంది. బాధ్యతగల పుర్యోగాలన్నీ ఇలాంటి స్వార్థపరులలో నిండిపోతే, ఇక సుపరిపాలన అంటూ లేనట్లే. ప్రభుత్వం ప్రత్యక్షనరకంగా మారుతుంది. స్వపరిపాలన లేక ప్రజా పరిపాలనయొక్క అర్థగౌరవం యావత్తూ పోయి ముక్కలు, చెక్కలు అవుతుంది.

ఈ సాంఘికపక్షపాతమన్నది, అజ్ఞానంవల్ల జనిస్తుంది. ఇది ప్రత్యేకంగా ఒక సంఘానికిమాత్రం వర్తించదు. మొట్టమొదట్లో, కొన్ని సంవత్సరాలు స్వార్థపరులైన కొందరు వ్యక్తుల ఆందోళనాఫలితంగా ఒక్కొక్కచోటనూ, ఉపఘాతకులైతే పొడసింది. చిట్టచివరకు, కడచిన జనరల్ ఎన్నికలలో ప్రజాసామాన్యం, నియోజకవర్గమే ఈ విషాన్ని అంతరింపచేసింది. గత యిరవైయేండ్లలోపలను ప్రజలలో అద్భుతమైన ప్రబోధం కలిగింది. ప్రజ లంద అమాయకులుగ లేరు. వారిని మోసగించటానికిగాని, భ్రమింపచేయటానికిగాని వీలు కాదు. ప్రజలచేత ఎన్నుకోబడినవా లెవరుగానీ ప్రజా క్షేమానికి విరుద్ధంగా ప్రవర్తించినట్టయితేనేం, ప్రజలయెడ అక్రమంగా ప్రవర్తించినట్టయితేనేం, ఏవిధమైన సాంఘికపక్షపాతాలకు లోనుగాకుండ, అట్టివారిని అధికార పదవులలోనుండి తొలగతరుమటానికి తమచేతుల్లోనే అధికారం వున్నదని ప్రజలు గ్రహించారు. దక్షిణదేశంలో బ్రాహ్మణ బ్రాహ్మణేతర విభేదాన్ని గడచిన ఎన్నికలలో వోటరులు రూపుమాపింది ఈ విధంగానే.

అదేవిధంగా, అంతకు పూర్వంకూడా, బ్రాహ్మణేతరులకు సాంఘికసూత్రం ప్రకారం 28 స్థానములు ప్రత్యేకింపబడగా, సంయుక్త నియోజకవర్గములు 28 స్థానములకుగాను నలుగురిని ఎన్నుకొని స్థానములప్రత్యేకింపు పద్ధతిని అంతరింప చేశారు. నియోజకవర్గం సరిగ్గా ఎన్నుకొన్నారనుకోవాలి, మొదట 28 స్థానములు ప్రత్యేకింపబడవలెనని ఆందోళనచేసిన ఆ బ్రాహ్మణేతర నాయకులే, దానిని వద్దని, ఆ ఉత్తరువును రద్దుచేయించారు. సంయుక్త నియోజకవర్గముల వల్లను, వాటికిగల శక్తిచేతను గత 20 సం॥లలో అటువంటి ఫలితములు కలిగినవి. అటువంటి ఐకమత్యం మేర్పడి, తమ సంఘానికి ఇప్పటికంటె ఎక్కువ ప్రాతినిధ్యం రావలెనని కోరితే ముస్లిం సంఘము ఏకోలదిమంది స్వసంఘీయులకో ఏకో నాలుగు ఉద్యోగములు, పదవులు ఆశించటంకంటె సంయుక్త నియోజకవర్గములు కావలెనని కోరవలెను. సంయుక్త నియోజకవర్గములద్వారా స్థానికసంస్థలకు ముస్లింసభ్యు లెన్నుకొనబడినప్పుడు ఇటువంటిఫలితములు సాధింపబడినవి

సాంఘిక విభేదాలకు మూలం :

తమ తమసమస్యలను పరిష్కరించుకొనే నిమిత్తమున్నూ, తమపరిపాలనను నిర్వహించుకునేందుకున్నూ ఆంగ్లేయు లీదేశంలో నిర్మాణం చేసిన పరిపాలనావిధానం ఈ సాంఘికవిభేదాలకు మూలకారణం అయింది. గ్రామస్థులచేతులలో వుండే అధికారం యావత్తు వారినుండి తొలగింపబడి పై యధికారులవశం చేయబడినది. ప్రజలు కేవలం బానిసలస్థితికి వచ్చివారై, అధికారుల ఉత్తరువులను శిరసావహించటము, ప్రభుత్వమువారికి పన్నులను చెల్లించటము తప్ప మరొక బాధ్యతలేనివారైనారు. స్థానికసంస్థలకుగాని, శాసనసభలకుగాని ఎన్నికలలో పోటీజేసే అభ్యర్థులు అధికారప్రాబల్యంవుంటేనూ మాత్రమే గెలుస్తారనే నమ్మకం 1919-20 వరకు వుండేది. అమాయకులైన ప్రజలు తమతో సంబంధం కలిగివుండే ప్రభుత్వాధికారియొక్క ఆజ్ఞను వేదవాక్యంగా పాలించేవారు. రాచకీయాధికారం యావత్తు ఉద్యోగాలలోను, ప్రభుత్వంవారికచేరీలందును కేంద్రీకృతమై వున్నదని నాయకులు నమ్మేవారు. అందుచేత, ఆప్రభుత్వోద్యోగుల సహాయ కంపద లేనిది ఎన్నికలలో విజయం కొంచటం అసాధ్యమని అనుకునేవారు.

తమచేత నిర్మింపబడిన ఈపరిపాలనాపద్ధతిలో ప్రభుత్వోద్యోగులు శాశ్వతంగా తమకు భృత్యులై, ప్రభుభక్తి పరాయణులై ఉండగలరనిన్నీ, వారి ద్వారా అమాయికమైన జనసామాన్యమును శాశ్వతంగా తమ గుప్పిళ్లలో వుంచుకొనగలమనిన్నీ బ్రిటిషువారు విశ్వసించారు. గత 20 సంవత్సరములలోపునను, అప్పటికప్పుడు ప్రజల జాతీయశక్తిని తాము అణచివేయగలిగినామనే బ్రిటిషువారు భావిస్తూవచ్చారు. దక్షిణదేశంలో మొదట ముస్లిములును, పిదప బ్రాహ్మణేతరపక్షంవారున్నూ ఈ దురభిప్రాయానికేలోనై, బ్రిటిషువారిని అనుకరించినారు. కాంగ్రెసు స్థాపింపబడినది మొదలుకొని, ద్రవ్యముపై అధికారమునందు ప్రాథమిక ప్రజలచేతులలోనికి వచ్చునట్లు చేయుటకే ఆందోళనచేయుచుండెను గాని, కొలదిమందికి ఉద్యోగముల నిప్పించుటకు ప్రాకులాడుట లేదను విషయమును సాంఘికనాయకులు విస్మరించిరి. స్వపరిపాలనయొక్కసారమును గుర్తించి, కేవలము ఉద్యోగములనెడి ఛాయకొరకు ఈసాంఘిక ప్రయోజనవాదులు ప్రాకులాడ నారంభించిరి. స్వతంత్ర పోరాటమందు మనము చిట్టచివరిమెట్టుపై నున్నప్పటికిని, మహత్తరమైన జాతీయ సంఘర్షణయందు నిమగ్నులమై యుండినప్పటికిని, హిందువులు ముస్లిములు అదిగాగల సమస్తసంఘములవారును ఆశించెడిది స్వపరిపాలనాధికారమేగాని, ఉద్యోగముల విభజనకాదను విషయమును ముస్లింలీగు నాయకులు ఇప్పటికిని తెలిసికొనజాలకపోవుట విచారకరము. ఈ ఉద్యోగముల పంపకము పరులజోక్యము లేకుండ మనలో మనమే పరిష్కరించుకొనగలము.

సమస్తవిధముల సమాధానప్రయత్నములు చేయనప్పటికిని, అవేమియు ఫలింపనందున, తుదకు కాంగ్రెసు వర్కింగుకమిటీవారు కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీని సమావేశపరచి తద్వారా ఈ సమస్యలను పరిష్కరింప జూచుచున్నారు. కాని దీనికి సైతము ముస్లింలీగు వారు సమ్మతించుటలేదు. సమ్మతించినను, సమ్మతింపకున్నను సరియైన సమయములో, క్రమమునుపనిని మనము [illegible] లీడవలెను.

నిర్మాణ కార్యక్రమము :

నిర్మాణ కార్యక్రమమున కంతటికిని హిందూ-ముస్లింసంఘీయత ప్రధానమైనదానిగా గాంధిమహాత్ముడు నిర్దేశించియున్నాడు. కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీకికూడ అదే ముఖ్యమైనది. అందుచేత ఈ విషయమును నుడిన దృఢత్వంతో మనం పకడింపవలసియున్నది. హిందూ మహమ్మదీయ సఖ్యతను పెంపొందించుటకు, ఈ రెండు సంఘములలోను స్త్రీలయందును, పురుషులయందును యుక్తవయస్కు లెందరో తెలిసికొనుటకు, మన రాష్ట్రమందలి లెక్కలను బట్టి పరిశీలించెదము.

మన రాజధానియందు మొత్తం 340 పట్టణములు, 51,487 గ్రామము లున్నవి. మొత్తం జనసంఖ్య 4,67,40,107. ప్రజలలో నూటికి 13.4 వంతులు పట్టణవాసులు. 86.6 వంతులు గ్రామవాసులు. ఒక్కొక్క గ్రామమందు సగటున 786 మంది జనులున్నారు.

పట్టణవాసులు మొత్తము 340 పట్టణములలో యున్నారు. మహమ్మదీయులు 33,05,937 మందిలో ఎందరు పట్టణవాసులు, ఎందరు గ్రామములలో నివసించుప్రజలు, వారి ఆర్థికపరిస్థితి ఎట్టిది, వారిని స్వయంపోషకముగ జేయుటకు మార్గమేమి అను విషయములను మనము యోచించవలెను. ప్రభుత్వోద్యోగములను పంచిపెట్టటంచేతనే ఏ సంఘమును గాని స్వయంపోషకముగ చేయలేమన్న విషయము సర్వజనాంగీకృతమే. తగినటువంటి గృహపరిశ్రమలను నెలకొల్పుట వల్లను, కార్మికులకు పనిని కల్పించుట చేతను, భూమిలేనివారికి సాగుభూమినంత వరకు భూపంపకములను ఏర్పాటు చేయుట ద్వారాను ప్రజలకు స్వయంసమృద్ధి చేకూర్చవలెను.

[illegible] రాష్ట్రములలోనే కాదు, ఇతర రాష్ట్రములలో కూడను మాదిరి, సట్టు, ఉన్నవస్త్రములను నేయుట మహమ్మదీయ [illegible] ప్రాంతములలో కూలు పడుకువారు రున్నారు. అనేక చోట్ల మహమ్మదీయ స్త్రీలందరు యింట్లలో కూలు పడుకువారు రున్నారు. ఇవిగాక, ఇంకా అనేకశతాబ్దాలుగ మహమ్మదీయులు వ్యవసాయము, వర్తకము, వాణిజ్యము మొదలైన వివిధవృత్తులలోను సరిక్రమించుచున్నారు. కార్మికులుగ కూడ చాలామంది జీవనోపాధిని గడించుకొనుచున్నారు. ఈ వివిధవృత్తులను అభివృద్ధిపరచి, వీనిలో పరిచేయువారందరికి సంపత్సమృద్ధిని కలుగజేయగల ప్రభుత్వముమీద పీరంద రాశించుట. [illegible] ప్రజలకు క్రమంగా బోధపరచిన ఎవరుగాని దేశస్వాతంత్ర్యానికి విరుద్ధంగా వుండరు. సాంఘికసమస్యను పరిష్కరించవలానికి [illegible]

జ్వాంతరయాన్నను రాజ్యాంగప్రణాళికను, ప్రజలామోదంతోనే ఈపనుగ్యము యావత్తు పరిష్కారం కొనగలదు. సంఘీయమైనదీయసంఘంలో ఫండే యుక్తవయస్కులకు (స్త్రీ)పురుషులను, ఇక్కడ అల్పసంఖ్యాకసంఘముల వారందరుకూడ ఆప్రణాళికపైన పనిచేయవచ్చును. ఇదివరకు చెప్పినట్లు కొదవలుగదు.

కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీ

ప్రజాపరిషత్ ఎప్పుడు :

శ్రీ సుభాష్చంద్రబోసుగారు, "భారతదేశమునకు స్వాతంత్ర్యం వస్తేనే తప్ప సామ్రాజ్యవాద ప్రభుత్వాధ్వర్యంక్రింద, ప్రత్యేక నియోజకవర్గములపై ఎన్నుకోబడి ఏర్పరుపబడ్డ ప్రజాపరిషత్ ఎన్నిటికి మనకుపయోగించ"దని డిల్లీనుంచి గావించిన ప్రకటనలో చెప్పియున్నారు. పైగా బ్రిటిషువారు స్వప్రయోజనమునకుదీని కంగీకరిస్తారేమో ? ఆప్రమాదం జరుగకుండా జాగ్రత్తగా ప్రజలును నాయకులను హెచ్చరించా లన్నారు. ఇక జిన్నాగారు జనసామాన్యము నిరక్షరకుక్షియైయున్నప్పుడు ప్రజాపరిషత్పేమిటని హేళన పూర్వకంగా ఖండించారు. తర్వాత ఫెడరల్ ప్రధాన న్యాయమూర్తి సర్ మారిస్ గ్వయరుగారు విస్తృవాసంతరమున రాజ్యాంగము లేర్పరచుకొన్న ఫ్రాన్సు మొదలగు దేశముల పద్ధతినిగాక, వలసరాజ్యములలో జరిగిన మాదిరి ప్రజాపరిషన్నిర్మాణము జరుగవలెననిన్నీ, సర్ సికిందర్ హయత్ ఖాన్ గారు సూచించినటుల భేదముల సర్దుకొని, ఏదో ఒక ఏర్పాటు గావించుకొనుటకు వివిధపార్టీ నాయకుల సమావేశమే బాగుండ వచ్చునని సూచించారు. మితవాది సభలో పండిత ఇక్బాల నారాయణగుర్తుగా రుపన్యసిస్తూ కాంగ్రెసు సూచించిన కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీ కష్టంతో కూడినమాట అంటూ బ్రిటిషుగవర్నమెంటే రాష్ట్రీయ శాసన సభలలో నుంచి, వాణిజ్యసంఘాలలోనుంచి, సంస్థానాలలోనుంచి ప్రతినిధుల నేరి, వారితోబాటు బ్రిటిషుప్రభుత్వంకూడా కొందరిని నియమించి ఒక చిన్నకాన్‌స్టిట్యూషను చేయవచ్చుననీ, దీనినే రాజ్యాంగనిర్మాణానికి భారతదేశపు జ్ఞానం సమకూర్చుట యగునని సూచించారు. హిందూమహాసభవారు సంయుక్త నియోజకవర్గాల నాధారంచేసుకొని యెన్నికలు జరుగవలెనను పట్టింపుతోమాత్రము కాంగ్రెసువారిలాగానే ప్రజాపరిషత్ ఏర్పాటు కంగీకరించారు.

సుభాష్‌బోస్ గారు చెప్పినది స్వరాజ్యము వచ్చాక గాని వీల్లేదు. అయితే ఏదో ఒడంబడిక, సంధిద్వారా గాని, లేక రష్యా ఫ్రాన్సులోవలె శత్రుపక్షం నాశనమైగాని అధికారం మనచేతుల్లోకి రావాల్సివుంది. సంధి గనుక జరిగేటట్టయితే వివరాలు వ్రాసుకోవలసివచ్చినప్పుడు గాని బాధే లేదు. శత్రుపక్షాల్ని నామరూపాలు లేకుండా జేసి జయించినపక్షమే గనుక రాజ్యాంగము నిర్మించుకోవలసివస్తే అసలు తగవే లేదు. ఈ రెండు సందర్భాలు సానుకూలించకపోయినప్పుడే చిక్కు వచ్చేది.

నిర్వచనము - నిరూపణము :

వివరాల్లోకి పోయే ముందర అసలు ప్రజాపరిషత్ అంటే నిర్వచించడం అవసరం. ఒకదేశంలో రాజకీయ, ఆర్థికస్వాతంత్ర్యం నిర్మించి, రాజ్యాంగం నిర్మించుకొనేందుకు ప్రజలచే ఎన్నుకోబడ్డ సభే పై జెప్పిన ప్రజాపరిషత్తు అవుతుంది. గత 52 సంవత్సరాల్లో 30 ఏండ్లు పాటు విన్నపాలు అర్జీలద్వారా ఇందుకోసం కాంగ్రెసు పనిచేసింది. 1921 లో త్రివిధ బహిష్కారము మొదలుపెట్టింది. అప్పుడు నిర్మాణ కార్యక్రమం, హిందూముస్లిం సఖ్యత జోరుగా సాగాయి. అయితే, ఆశాసనోల్లంఘన మొదలుపెట్టేటప్పటికి అరెస్టులు, అందరూ జెయిలుకు వెళ్లడం తటస్థించింది. అయితే మహమ్మదాలీ, షౌకతాలీ లను వదలిపెడితేనే సంధి కుదింపబడతా మనే మరలే అప్పుడు పెట్టబట్టి ఈసభ ఏర్పాటుకు మొదటి అవకాశం తప్పి పోయింది. ప్రభుత్వం అంతులేని దౌర్జన్యం అవలంబించేటప్పటికి మళ్లి జాతీయభావం ఎప్పటికైనా ప్రజల్లో తలెత్తుతుందా అనిపించింది. 1930 లో ఉప్పుసత్యాగ్రహానంతరం గాంధి ఇర్విన్ ఒడంబడిక సంధినుండి తప్పించుకోవడం కోసం బ్రిటిష్ వాళ్లు రౌండుటేబిల్ కాన్ఫరెన్సు ఏర్పాటు చేసి మొన్న పైస్రాయి గారు 52 పెద్దమనుష్యులను పిలచినట్లే వివిధమతాలవాళ్లను పిలచే పరికి ఎవళ్ల గోల వాళ్లకక్కడ వెళ్లిపోయటంఅంతా రసాభాసమైసమాధానానికి తావులేక గాంధీగారు ఉత్తరచేతు లూపుకుంటూ రావలసి వచ్చింది.

ఈ మాదిరిగా సభానిర్మాణానికి రెండో అవకాశం జారిపోయింది.

ఇక మూడోసారి 1932 లో గాంధీగారినీ, వర్కింగ్ కమిటీసభ్యులనీ అరెస్టు చెయ్యడం మళ్లీ మితిలేనిదౌర్జన్యము ప్రభుత్వం అవలంబించేటప్పటికి ఉద్యమాన్ని అణచెయ్యడంలో వాళ్లు విజయంపొందా రనుకున్నాం. ఈ మాదిరిగా అహింసా పోరాటాలు జరిగాక మూడుసార్లు ఈసభ నిర్మాణానికి అవకాశాలు తప్పిపోయాయి.

తదనంతరకథ:

1935 భారతప్రభుత్వచట్టం సరియైన ప్రజాప్రతినిధుల సలహాతో ఎంతమాత్రం రచయారుచెయ్యబడలేదు. నిజమైనస్వాతంత్ర్యం ఏమన్నా సాగుతుందేమోనని గవర్నర్లకు ప్రత్యేకరక్షణలు ఏర్పాటుచేశారు. కాంగ్రెసువారు 1937 ఎన్నికల్లో విజయంపొందాక ఆరక్షణలుపయోగించమనే ప్రకటన బ్రిటిష్‌వాళ్లు చేశాకే పదవులస్వీకరించడం జరిగింది. లేకపోతే ఈచట్టం అప్పుడే భగ్నమై యుండేది. గవర్నర్లు 93వ సెక్షనుతో అప్పుడుపరిపాలించడానికి అభ్యంతరం ఆక్షేపణలేకపొయ్యేది. అయితే రెండేండ్ల నాలుగుమాసాలు ఏమీ తగవుల్లేకుండా, చట్టాన్ని భగ్నం చెయ్యాలనన్న తలంపుతోనే, సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచిని రాబట్టడానికి ప్రయత్నించి, అనుకొన్నంత చేయలేకపోయినప్పటికి, ముఖ్యంగా జమీందారీ, రైత్వారీప్రాంతాలవాళ్లకి అనుకున్నది చెయ్యలేకపోయాం. ఇంతలో ఈ యుద్ధం వస్తుందనీ, బ్రిటిష్‌వాళ్లు ఇట్లా తమ యుద్ధాళయాలు భారతదేశంవిషయంలో చెప్పమనేటప్పటికి తలాయిస్తారనీ తిరిగి సహాయనిరాకరణం ఇంతత్వరలో వస్తుందనీ అనుకోలేదు. అయితే బ్రిటిష్‌వాళ్ల వింతనడవడే మన అసాహాయోద్యమానికి మంత్రుల రాజీనామాకి దారితీసింది. రాజీనామాలతర్వాత, బ్రిటిష్‌వాళ్ల యుద్ధాశయాల ప్రకటనకు కొదు. హిందూముస్లిం సఖ్యతసాధనకు సర్వవిధాల యత్నించి, విఫలమై, కాంగ్రెసు ప్రజాపరిషన్నిర్మాణానికి పూనుకొంది.

ఈ విషయాలన్నీ అసలు ప్రజాపరిషత్తును పిలవడానికి అవసర మెందుకు వచ్చిందో చెప్పడానికి చెప్పవలసివచ్చినది. బ్రిటనుకు ఇండియాకు యుద్ధం జరిగి సంధిజరిగాక ప్రజాపరిషత్తును ఇప్పుడు మనం పిలవమనడంలేదు. 1930-31 నుంచి నేటివరకు మనచర్యలు, మనమంత్రుల కాంగ్రెసు పాలన, స్వతంత్రపోరాటంలో భాగమేనని పైస్రాయి, భారతకార్యదర్శి, కాంగ్రెసు ముస్లింలీగు సభ్యులుగల సలహాసభలో వ్యవహరిస్తామని చేసినప్రకటనలు ఒకవిధమైన ఒడంబడిక ప్రయత్నమనీ చెప్పాలి. ఇతరదేశాల్లో కొన్నిసందర్భాల్లో జరిగినట్లుగా పోరాటం జరిగాక, చేసుకొన్న సంధిఫలితంగా ఈ సభను మనం ఇక్కడ పిలవమంటున్నాం అనేందుకు వీల్లేదు. అయితే ఇంతవరకు జరిగినదంతా ఒక ఏకపోరాటమనీ, ఇప్పుడు వాళ్లుచేసిన ప్రకటనల ఒడంబడికకు చేసే సూచనలనీ చెప్పాలని ఉంటుంది. అందువల్ల సుభాష్ బోసు చెప్పినవిషయంగాని, ఐర్లండులో ఏర్పడ్డ పరిస్థితులుగాని ఇక్కడ వర్తించడంలేదు. స్వయం నిర్ణయమిమ్మనటంలో మనమింకా ప్రథమ ఘట్టంలోనే వున్నాం. కేంద్రంలో ప్రజలకు అధికారం ఇంకావశంకాలేదు. మా రాజ్యాంగాన్ని నిర్మించుకోవడానికి అంగీకరించండయ్యా అని మనము అడిగినన్నాళ్లు బ్రిటిషువాళ్లతో సంబంధం తెంపుకోలేదనే చెప్పాలి. ఈ పరిస్థితుల్లో, మంత్రులు రాజీనామా ఇవ్వకపూర్వమే ప్రజాపరిషత్తు మాట అడిగియుంటే యుక్తంగా నుండి యుండదా అనే ప్రశ్న వస్తుంది.

"కాంగ్రెసుమంత్రు లుండేగా ఈమాట అడిగివుంటే పరిషన్నిర్మాణవిషయము ప్రజలతో చర్చింపవలసినదని పైస్రాయికి బ్రిటిష్‌వాళ్లు సూచన లిచ్చేవారు బ్రిటిష్‌వాళ్లు ఒప్పకుంటే పైస్రాయి రాష్ట్రప్రభుత్వాలనుగాని, దిగువ శాసనసభలనుగాని, ఎన్నికల నడపడానికి తనతోపాటు ఒకకమిటీని నియమించవలసిందని ఆయా రాష్ట్రప్రభుత్వాలను కోరియుండేవాడు. వయోజన ఓటుపద్ధతిని ప్రత్యేక నియోజకవర్గములతో ఎన్నికలు ఏర్పాటులు సాగిపోయేవి. రాష్ట్రప్రభుత్వములే నడపివుండేవారు. అప్పుడు ఆయారాష్ట్రముల కెన్నుకోబడిన సభ్యుల సభలు కేంద్రజాతీయపరిషత్తుకు తమతమ కోటాప్రకారము ప్రతినిధుల పంపేవారు. సంస్థానాధిపతులుగాని, నరేంద్రులుగాని బ్రిటిష్‌రాష్ట్రసిద్ధులతో బప్పకుంటేనే పరిషత్తులో స్థానంయుండియుండెడిది. వారు అంగీకరిస్తే మొదట ఉత్తరువుతో పాటే బ్రిటను, ఇండియాల సంధిప్రకటనతో జనుకటిసంఘులు, ఒడంబడికలు రద్దు చెయ్యబడేవి. ఈమధ్యకాలంలో రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా బాధ్యతాయుత ప్రభుత్వాలుగా వర్తించేవి. అప్పుడు ఆపరిషత్తులో సభ్యులసంఖ్య 500 లో 600 లో నిర్మింపబడేది. [illegible] అనే ఆయన ఏంచైనా [illegible]

క్రసీ అనే పుస్తకములో పైవిధంగా వ్రాశాడు. కాంగ్రెసు మంత్రులు [illegible] లిచ్చేవారు కాబట్టి పైవిషయం లేమి మనకిప్పుడు వస్తుంది.

మనకు అధికారం లేనప్పుడు వయోజన ఓటుపద్ధతిని [illegible] ఎన్నికలపట్టీలు తయారు చేయడం సాధ్యంకానప్పుడు సభచందస్థానములో పనిచేయవలసి [illegible] అనే విధిర్కించారనిపిస్తుంది.

బ్రిటిష్‌వాళ్లను యుద్ధాశయాలు భారతదేశం సందర్భములో ప్రకటించమనటం, రాజ్యాంగ నిర్మాణ ప్రజాపరిషత్‌కు అనుమతిమ్మనటం, పైస్రాయికి ప్రజాపరిషన్నిర్మాణంలో భారతప్రజలతో సమాధానపడుమని సూచన నివ్వవలసిందిగా బ్రిటిష్‌వాళ్లను మనం ఆహ్వానిస్తున్నాం అన్నమాట. దీనికి సకాలంలో వాళ్ళు సమాధాన మియ్యకపోతే కాంగ్రెసు తదనంతరచర్య నిర్ణయిస్తుంది. ఈలోపున నిర్మాణకార్యక్రమం సుభాష్‌బోస్‌వంటి వారిఅధ్యక్షతంతరం పెట్టినా సాగిపోతుంది. అయితే ఆ కార్యక్రమం పరిపూర్ణంగా సాగేదాకా పోరాటం సాగించకూడదంటే మనజన్మలో స్వరాజ్యం సంపాదించ లేమన్నమాటే. అప్పుడు ప్రజాపరిషత్తుకు ముందా వెనుకా సత్యాగ్రహం అనేప్రశ్న వస్తుంది. ప్రజాపరిషత్తు పిలచినపిదపే పోరాటం జరగాలి. రాష్ట్రప్రభుత్వాలు లేకపోయినప్పుడు, బ్రిటిషువాళ్ళు సహాయం చెయ్యనప్పుడు ప్రజాపరిషత్తు ఏర్పా టెల్లాగు అనొచ్చు.

రాజ్యాంగ నిర్మాణమార్గాలు

రాజ్యాంగ విధానా లీక్రింద విధాలుగా ఏర్పాట్లు చెయ్యవచ్చు.

1. కొన్ని హద్దులతో మామూలు శాసనసభచేతనూ,
2. రిఫరెండం పద్ధతిద్వారా ప్రజలచేతనూ,
3. ఫెడరల్ స్టేటులోవున్న సంస్థల మెజారిటీ సంస్థలచేతనూ
4. స్పెషల్ కన్వెన్షనుద్వారానూ.

ఫ్రాన్సులో విప్లవంలో చాలాసార్లు రిఫరెండంపద్ధతి అవలంబింప బడింది. స్విట్జర్లాండు, ఆస్ట్రేలియా, ఐరిష్ ఫ్రీస్టేటులలో ఇది అమలులో నున్నది. బ్రిటనులో ఎప్పుడు ఈ పద్ధతి ప్రయత్నింపబడలేదు. పై తెల్పిన నాలుగు పద్ధతులలో మొదటిది రాజ్యాంగవిధానము సస్పెండు చేయబడుట చేతను, మూడవది ఫెడరేషను బ్రిటను చేతనే సస్పెండుచేయబడ్డది కాబట్టి మనకు అవసరంలేదు. ఇక రెండు నాలుగు పద్ధతులు మిగిలాయి. రెండవపద్ధతి కాంగ్రెసు తేలికగా అవలంబింపవచ్చు. అట్లాగే స్పెషల్ కన్వెన్షను గూడా ఏర్పాటుచెయ్యవచ్చు. కాంగ్రెసు ఉత్తర్వుల ప్రకారం స్త్రీ పురుష వయోజనుల ఎన్నికపట్టాలు తయారుచేయబడగలవు. తాను నియోజకవర్గాల ననుసరించి ఏర్పరచిన నిబంధనల ననుసరించి ఎన్నికల కాంగ్రెసు జరుపవచ్చు. అటుల రాష్ట్రీయ పరిషత్ సభ లేర్పడి, కేంద్ర ప్రజాపరిషత్‌కు తమ ప్రతినిధులను పంపుకొనును. నరేంద్రులను అట్లా ఏకంగా మినహాయించవచ్చు. అటుల ఏర్పడిన ప్రజాపరిషత్ ఒక రాజ్యాంగవిధానము ఏర్పరచి ఎన్నుకోబడిన వయోజనులచే ఆమోదింపబడిన తరువాత బ్రిటిష్ పార్లమెంటు ఏమి మార్పు చెయ్యకుండా అంగీకరించడానికి పంపాలి. బ్రిటిష్ పార్లమెంటు దానికి నిరాకరిస్తే భారత ప్రజాస్వామ్య ప్రకటన ప్రత్యేక ప్రభుత్వం ఏర్పాటుచేసి రెండూ జంటగా నడుపుకు రావాలి.

మనపోరాటం అహింసానుగుణంగా వుంది. కాబట్టి ఇతరదేశాలు అవలంబించిన వాటితో మనకు పోలికలేదు. ఇతరదేశాలు ఎట్లాంటి పద్ధతులు అవలంబించాయి అని విచారించి మనం అవలంబించిన కార్యక్రమం ఋజుత్వం పరీక్షచెయ్యనక్కరలేదు. అహింస, నిర్మాణ కార్యక్రమం, హిందూముస్లిం సఖ్యత ఈభారతప్రభుత్వానికి నిజమైన పునాదిగా వుండగలవు. ఏ పేరుపెట్టినా నిర్మాణ కార్యక్రమంలో రాటం మార్గం అందులోని ముఖ్య అంగాలుగా వుంటాయి. దీనిని కొంతమంది హేళనచెయ్యవచ్చు. దీనిప్రాముఖ్యత వారికి తెలియకపోవచ్చు. స్వతంత్ర సంపాదనకు, ఇన్నిపోరాటాలు, ఇంత హంగామా తదంగము, మనం అహింస అవలంబించినా ఇంకొకరు దౌర్జన్యం అవలంబించినా, ప్రజలకు తినేందుకు తిండి, కట్టుకొనేందుకు గుడ్డా ఇచ్చేందుకేగదా ! వడుకుట నెయ్యటంవల్ల కొనుక్కొనక్కరలేకుండా బట్ట, పొలంమీద పండించుకొన్న గింజలవల్ల తిండి గ్రామస్థులకు దక్కేది. మహాత్ముడు ప్రస్తుతం నిర్మాణకార్యక్రమము సాగించమనడంలో అదే ప్రధానాశయం. ఈ సందర్భంలో అలహాబాదులో ఈనెల రెండవతేదీన ప్రొ॥ జెయిన్ గారుచెప్పిన మాటలు గమనింపదగియున్నవి:— ఇప్పటివలె మరొక మహాభారతయుద్ధమునకుగాక, ఆధునిక యంత్రపరికరములు సౌఖ్యసంపదలకు ఆలవాలమగునటు లుపయోగపడునటుల చూడవలెను. ఇందులకు కమ్యూనిజంగాని, క్యాపిటలిజంగాని, సోషలిజంగాని, నేషనలిజంగాని, ఇంటర్నేషనలిజంగాని మనకుపయోగింపవు. ప్రయివేటు వ్యక్తులలాభము, సంఘశ్రేయమునకు ఆటంకముగాకుండువిధమున ఆర్థికపరిస్థితులు మార్చుటయే మార్గము గనిపించుచున్నది.

మహాత్ముని అహింస, చరకానిజస్వభావమును, ప్రయోజనమును తెలుసుకొనిన మానవజాతి సౌఖ్యముగ వర్ధిల్లుటకు తోడ్పడగలవు. చరకా అభివృద్ధికై కృషిచేస్తే, దేశంలో అహింసాసైన్యశిక్షణకు, స్వయం పోషకస్థితికివచ్చుటకు, అవసరమైనపుడు త్యాగమొనర్చిపోరాడుటకు వీలుండును. ప్రజాపరిషన్నిర్మాణ ఏర్పాటులు దేశమునందుచేయుచుండిన అట్టిఫలితములే గలుగగలవు. మారిస్ గ్వయరుగారు తెలిపినసభలు హిందూ ముస్లింభేదముల, చిక్కులనిడదీసి ఐకమత్యము ఏర్పడుటకు తోడ్పడవు.

రాష్ట్రీయప్రభుత్వములలో కాంగ్రెసువారు పదవులందుండగా ఏర్పడిన అసెంబ్లీకి, భారతప్రభుత్వచట్టముక్రింద ఏర్పడినదని, ప్రజలు నిరక్షరులని ముస్లింలు అంగీకరింపకపోవచ్చు. ఈఅభ్యంతరాలులేకుండా ప్రతియువకునూ, యువతీ చదువుకొన్నా, చదువుకోకపోయినా, ఆస్తివున్నా లేకపోయినా, ఏకులమునకు చెందినా ప్రజాపరిషత్తుకు సభ్యుల నెన్నుకొనుటకు ఓటుఅధికారంవుంది. ఇంగితజ్ఞానముగలవారెవరూ దీనికి అభ్యంతరం తెలుపలేదు. గ్వయరుగారి సూచనలు ఇందుల కెంతమాత్రము తోడ్పడవు. హిందూముస్లింసఖ్యతకు బ్రిటిష్‌వాళ్లను ఒప్పించేందుకు ఇంతకన్న వేరేమార్గంలేదు. కోటానకోట్లు ప్రజల ప్రజాపరిషత్తునునిర్మించి, రాజ్యాంగ నిర్మాణ మేర్పరచి, బ్రిటనును అంగీకరించు మనుటకు వారు సాహసించలేరు. అంగీకరింపకపోతే ప్రజలమీద యుద్ధంప్రకటించినట్లే.

అటువంటి సర్వజనీనసహాయం, బలం, ప్రజాపరిషన్నిర్మాణానికి గావాలి. అట్టిశక్తే అహింసాపోరాటవిజయానికి ధైర్యంఇస్తుంది. ఎట్టి సంఘటనలైనా ఎదుర్కొని స్వాతంత్ర్యం సంపాదించేందుకు తోడ్పడుతుంది.

జిన్నాగారి ఆక్షేపణము :

అయితేజిన్నాగారు కాన్‌స్టిట్యుయెంటు అసెంబ్లీ సూచనను ఖండించుచున్నారు. జనసామాన్యానికి విద్యలేదని ఆ అసెంబ్లీ అర్థమేమా. దానికి రాజ్యాంగనిర్మాణాధికార మెట్టిదుండునో వారికి తెలియదని ఆ ఆక్షేపణకు కారణంగా చెప్పెదరు. ఈ దేశానికి స్వపరిపాలనము కావలెనని కోరుచున్నప్పుడు కాంగ్రెసుపుట్టినప్పటినుంచి 1921 వరకు బ్రిటిషువారుగూడా యిటువంటి ఆక్షేపణనే చెప్పేవారు. అందుకనే కాంగ్రెసుప్రారంభవిద్యను నిర్బంధోచితము చేయవలెననెను. అందుకు బ్రిటిషువారు డబ్బులేదనుచుండిరి. కాంగ్రెసు వెనుకటి విజ్ఞాపనపద్ధతులకే కట్టుపడి ప్రజలలో ప్రారంభవిద్యావ్యాప్తివల్లనే ప్రబోధంకలుగవలెనని పేచీయున్నట్లైతే ప్రజాప్రబోధం కలగటానికి, సంపూర్ణస్వాతంత్ర్యం కావలెనని కోరటానికి యింకా వందసంవత్సరాలు పట్టేది. కాంగ్రెసు గాంధిమహాత్ముని చేతులలోకి వచ్చినతరువాత 20 యేండ్లనుండి కాంగ్రెసుసందేశాలవల్ల ప్రజాప్రబ